ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం

Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

# SUPHALA AKSHARAM

బతుకమ్మ ఉత్సవాలు..
బతుకమ్మ కుంట ప్రారంభోత్సవం



THURSDAY 25TH SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 178 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 25 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 178 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా హైదరాబాద్

### హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ జిసిసి ప్రారభం
### హైదరాబాద్‌లో సర్వీస్ ప్రారంభించిన శ్రీధర్ బాబు



**హైదరాబాద్,సెప్టెంబర్ 24:**

హైదరాబాద్‌ను 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ గ్లోబల్ క్యాపబిలిట- సెంటర్ (జీసీసీ)ను ఆయన రాయదుర్గంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ప్రధానంగా అమెరికా, యూకేలలో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థకు 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు- ఉన్నాయి. మొత్తం 3.16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ ఫార్చ్యూన్ 100 కంపెనీ వార్షిక ఆదాయం 70 బిలియన్ డాలర్లు అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఇలాంటి దిగ్గజ సంస్థ అమెరికా వెలుపల భారత్‌లో తన మొట్టమొదటి జీసీసీని ఏర్పాటు- చేసేందుకు తెలంగాణను ఎంచుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఇది హైదరాబాద్‌కు ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనం అని పేర్కొన్నారు. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు- చేసిన ఈ కేంద్రంలో హెచ్ సీఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు-) పెట్టుబడి పెట్టనుందని తెలిపారు. ఈ జీసీసీ కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా ఆరోగ్య

## ధ్వజారోహణంతో తిరుమల
# బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన చంద్రబాబు



తిరుమల,సెప్టెంబర్24

అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టం ధ్వజారోహణం వైభవంగా జరిగింది. బుధవారం సాయంత్రం మీనలగ్నంలో ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ నిర్వహించిన ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. రాత్రి తొమ్మిది గంటలకు నిర్వహించే పెద్దశేష వాహన సేవతో బ్రహ్మోత్సవాల వాహన సేవలు ప్రారంభమయ్యాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏర్పాటు చేసిన తొలి ధర్మకర్తల మండలి హయంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు తితిదే సిద్ధమైంది. ఉత్సవాలను పురస్కరించుకుని సీఎం చంద్రబాబు దంపతులు ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు- వస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ బుధవారం సాయంత్రం తిరుమల చేరుకున్నారు. ఈ సందర్భంగా గాయత్రి అతిథి గృహం వద్ద చంద్రబాబు, లోకేశ్‌కు తితిదే చైర్మన్ బీఆర్ నాయుడు,

# ఆర్టీసీలో ఏఐ వినియోగం

### మరింత వేగంగా సేవలకు నిర్ణయం
### ఎఐ వినియోగం కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు
### ఆర్టీసీ యాజమాన్యానికి మంత్రి పొన్నం అభినందన

హైదరాబాద్,సెప్టెంబర్ 24: అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తమ సేవలను మెరుగు పరుచుకునేందుకు ఆర్‌టిసి మరో గొప్ప అడుగు వేసింది. అన్ని రంగాలను ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను విస్తృతంగా వినియోగించాలని నిర్ణయించింది.







### బిసి రిజర్వేషన్లపై హైకోర్టులో
# పిటిషన్లు
### కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు



## మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణం

### రూ 525.36 కోట్ల వ్యయంతో పనులు
### ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న మంత్రి పొంగులేటి




## బంగాళాఖాతంలో అల్పపీడనం

### తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

విశాఖపట్నం,సెప్టెంబర్ 24:

ఉత్తర ఒడిశా, వాయువ్య బంగాళాఖాతం, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాల్లో కొనసాగుతున్న అల్పపీడనం మరింతగా ప్రభావం చూపనుంది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, గురువారం ఉత్తర మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. ఇది 26న బలపడుతూ వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఈ వాయుగుండం 27వ తేదీన దక్షిణ ఒడిశా - ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరం మధ్య ప్రాంతాన్ని దాటే సూచనలు ఉన్నాయని అధికారులు తెలిపారు.

పశ్చిమ బెంగాల్ ఉపరితల ఆవర్తనం నుండి ద్రోణి దక్షిణ ఛత్తీస్‌గఢ్, తెలంగాణ,



# ఆర్టీసీలో ఎఐ వినియోగం

తమ ఉత్పాదకత పెంపు, సిబ్బంది పనితీరు, ఆరోగ్య స్థితి పర్యవేక్షణ, ఖర్చుల తగ్గింపు, రద్దీకి అనుగుణంగా సర్వీసుల ఏర్పాటుతో పాటు- సేవలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడమే ఈ నిర్ణయానికి ప్రధాన ఉద్దేశం. దేశంలోనే
తొలిసారిగా ఎఐ వినియోగించిన ప్రజా రవాణా సంస్థగా తెలంగాణ ఆర్‌టిసి నిలిచింది. ఎఐ ప్రాజెక్టు అమలుకు హన్స ఈక్విటీ- పార్ట్‌నర్స్ ఎల్‌ఎల్‌పి అనే సంస్థ ఆర్‌టిసికి తోడ్పాటు- అందిస్తోంది. సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, ప్రణాళికాబద్ధమైన అమలు వ్యూహాలను అందించి, అన్ని డిపోల్లో సులభంగా అమలు జరిగేలా ఆ సంస్థ సహకరిస్తోంది. సంస్థలో ఎఐ వినియోగం కోసం ఒక ప్రత్యేక టీంను యాజమాన్యం ఏర్పాటు- చేసింది. సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి, అవగాహన ఉన్న అధికారులను గుర్తించి ఆ టీ-ంలో ప్రాధాన్యం ఇచ్చింది. ఎఐ వాడకంపై ఆ టీమ్‌కు హన్స ఈక్విటీ- పార్ట్‌నర్స్ శిక్షణ ఇస్తోంది. ఎఐ ప్రాజెక్టులో భాగంగా మొదట 40 వేల మంది సిబ్బంది ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తున్నారు. గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ లో భాగంగా ఉద్యోగులకు చేసిన వైద్య పరీక్షల ఆధారంగా ఆరోగ్య పరిస్థితిని ఎఐ, మెషిన్ లెర్నింగ్ సహకారంతో అంచనా వేస్తున్నారు. మొదట పైలట్ ప్రాజెక్టుగా ఆరు డిపోల్లో అమలు చేయగా మంచి ఫలితాలు వచ్చాయి. ప్రస్తుతం అన్ని డిపోల్లోనూ ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. త్వరలోనే ఎఐ ద్వారా ఆటోమెటిక్ షెడ్యూలింగ్‌ను సంస్థ ఎ÷-లాన్ చేస్తోంది. రోజు, తిథి, పండుగులు, వారాల్లో ఎఐ మెషిన్ లెర్నింగ్ సహకారంతో ప్రయాణికుల రద్దీని అంచనా వేసి ఆ మేరకు బస్సులను సంస్థ ఏర్పాటు- చేయనుంది. ఆర్‌టిసిలో ఎఐ ప్రాజెక్ట్ అమలు తీరు గురించి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఇటీ-వల రవాణా, బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ ఉన్నతాధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఆర్‌టిసి ఎండి, విసి సజ్జనార్, ఆర్‌టిసి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆధునిక రవాణా అవసరాలకు అనుగుణంగా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు- సంస్థను ఆర్థికంగా, సాంకేతికంగా బలోపేతం చేయడం కోసం 2021 నుంచే అమలు చేస్తున్న స్ట్రాటజిక్ డిప్లాయ్మెంట్ ప్లాన్ (ఎస్‌డిపి) కీలక పాత్ర పోషిస్తున్నదని ఆర్‌టిసి ఉన్నతాధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి నెలా ఎస్‌డిపి సమీక్షా సమావేశాలను నిర్వహిస్తూ, స్వల్పకాలిక - దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశిరచుకుని, వాటి అమలులో సంస్థ చురు-కై-న చర్యలు తీసుకుంటు-న్నదని వివరించారు. తమ పనితీరు మెరుగుపరచుకోడానికి ఎఐని వినియోగించుకోవడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సంతోషం వ్యక్తం చేశారు. ఆర్‌టిసి ఉన్నతాధికారుల కృషిని అభినందించారు.ప్రపంచంలో ప్రస్తుతం ఎఐ ప్రభావితం చేయని రంగమే లేదని, రవాణా వ్యవస్థలో మార్పులను గుర్తించి ప్రజల రవాణా అవసరాలకు అనుగుణంగా ఎఐని వినియోగించుకోవాలని భావించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఈ ఎఐ ప్రాజెక్ట్ అమలుకు సమష్టిగా పనిచేసి ఆర్‌టిసి మరింత అభివృద్ధి సాధించేలా అధికారులందరూ కృషి చేయాలని సూచించారు. సంస్థ అభివృద్ధిలో భాగస్వాములుగా పనిచేస్తూ 2021 నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఎస్‌డిపి అమలు, ఎఐ ప్రాజెక్ట్ రూపకల్పనలో విశేషంగా తోడ్పడిన హన్స ఈక్విటీ- పార్ట్‌నర్స్ ఎల్‌ఎల్‌పికి చెందిన త్రినాధబాబు, సునీల్ రేగుళ్లను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించి, సన్మానించారు. సంస్థను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా బలోపేతం చేసేందుకే ఎఐ ప్రాజెక్టు అమలు చేస్తున్నామని ఆర్‌టిసి ఎండి సజ్జనార్ తెలిపారు. ఎఐ వినియోగం వల్ల సేవల్లో మరింత వేగం, కచ్చితత్వం, స్పష్టత ఉంటు-ందని ఆయన వివరించారు. ప్రయాణికుల అవసరాలు, ట్రాఫిక్ పరిస్థితులను బట్టి స్మార్ట్ షెడ్యూలింగ్ సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజా రవాణా రంగంలో సాంకేతికతను వినియోగించి దేశంలోనే తొలి మోడల్‌గా టిజిఎస్ ఆర్‌టిసి నిలవడం గర్వకారణమని అన్నారు.ఈ సమావేశంలో సంస్థ ఈడీలు మునిశేఖర్, ఖుష్రోషా ఖాన్, వెంకన్న, రాజశేఖర్, సిటిఎం శ్రీదేవి, సిపిఎం ఉషాదేవి, సిఈఐటి శ్రీదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవాలు...బతుకమ్మ కుంట ప్రారంభోత్సవం

### భారీగా ఏర్పాట్లు చేయండి: సిఎస్ ఆదేశం

హైదరాబాద్,సెప్టెంబర్ 24: ఈనెల 29 న సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించే భారీ బతుకమ్మ కార్యక్రమంతో పాటు-, 26న రాష్ట్ర ముఖ్యమంత్రి చే బతుకమ్మకుంట ప్రారంభోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. 29న నిర్వహించే కార్యక్రమం గిన్నిస్ బుక్ రికార్డ్ లో నమోదయ్యే అవకాశం ఉన్నందున విస్తృత ఏర్పాట్లు- చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్. మాట్లాడుతూ, అంబర్ పేట్ లో ప్రభుత్వం పునరుద్ధరించిన బతుకమ్మ కుంటను రాష్ట్ర ముఖ్యమంత్రి 26 న ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మలతో హాజరవుతున్నందున తగు ఏర్పాట్లను చేపట్టాలని జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులను ఆదేశించారు. బతుకమ్మ కుంట ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఆహ్వానాలను ప్రజాప్రతినిధులు, వీఐపీ లకు సకాలంలో పంపించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ను ఆదేశించారు. సాయంత్రం 4 గంటల నుండే పెద్ద సంఖ్యలో మహిళలు బతుకమ్మ కుంటకు చేరుకునే అవకాశమున్నందున శానిటేషన్, తగు బందోబస్తు, తాగునీటి సదుపాయం తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. అదేవిధంగా, 29 న సరూర్ నగర్ స్టేడియంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న గిన్నెస్ బుక్ రికార్డ్ బతుకమ్మ కార్యక్రమంలో దాదాపు 10 వేలకు పైగా మహిళలు బతుకమ్మలతో హాజరవుతారని వెల్లడించారు. సరూర్ నగర్ స్టేడియంలోనూ మహిళలకు మౌలిక సదుపాయాల ఏర్పాటు-తో పాటు- స్టేజి ఏర్పాట్లు-, విద్యుదీకరణ, శానిటేషన్ లను చేపట్టాలని రామకృష్ణా రావు స్పష్టం చేశారు. వీటితో పాటు-, 27 న ట్యాంక్ బండ్ పై సాయంత్రం బతుకమ్మ కార్నివల్, 29 న పీపుల్స్ ఎ÷-లాజా, 30 న ట్యాంక్ బండ్ పై పలు కార్యక్రమాలను ఏర్పాటు- చేశామని టూరిజం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ వెల్లడించారు. ఈ కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయడానికి సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, నగర పోలీస్ కమిషనర్ సి.వీ. ఆనంద్, ఆర్టీసీ ఎం.డీ సజ్జనార్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్ ఎంసీ కమిషనర్ కర్ణన్, ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, టూరిజం ఎండీ
వల్లూరు క్రాంతి, హైదరాబాద్, రంగా రెడ్డి జిల్లాల కలెక్టర్లు హరిచందన, నారాయణ రెడ్డి, సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



## మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణం

ఖమ్మం,సెప్టెంబర్24: ఖమ్మం నగర ప్రజల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి రూ 525.36 కోట్ల వ్యయంతో మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణలో విద్య, వైద్యం, వ్యవసాయ మార్కెటింగ్, వర్తక, వ్యాపార రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం అగ్రగామిగా నిలుస్తుంది. అయితే ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగు ప్రతి ఏటా వర్షాకాలంలో ఉధృతంగా పొంగి, పరిసర ప్రాంతాల ఇండ్లు, వర్తక , వ్యాపార సంస్థలు, పంటలు వరద ముంపునకు గురవుతున్నాయి. మారిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల వస్తున్న ఆకస్మిక వర్షాలు, క్లౌడ్ బస్ట్ లతో ప్రభుత్వ మౌలిక వసతులకు కూడా తీవ్ర నష్టం జరుగుతున్నది. పనులకు వెళ్ళిన వారు, ఇంటికి వచ్చి సామాన్లు, నిత్యావసరాలు సర్దుకునే వెసులుబాటు- లభించదు. దీనితో వందలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయి, కట్టు- బట్టలతో రోడ్డున పడుతున్నాయి. రోడ్లు ,విద్యుత్ స్తంబాలు, సబ్ స్టేషన్లు, పాఠశాల భవనాలు, తాగునీటి వసతు లు, పైపు లైన్లు , ఆరోగ్య కేంద్రాలు దెబ్బతింటు-న్నవి. రూరల్ మండలం లో పంటలు ముంపుకు గురవుతాయి. ఉదాహరణకు 2024 సెప్టెంబర్లో సంభవించిన క్లౌడ్ బస్ట్ తో మున్నేరుకు వచ్చిన ఆకస్మిక వరద ముంపుతో ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు రూ. 757 కోట్ల నష్టం జరిగినట్లు- అధికారులు అంచనా వేశారు. వరద ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పర్యటించి, బాధిత కుటు-ంబాలను పరామర్శించారు. మున్నేరు వాగు రివిట్‌మెంట్ వాల్ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్నేరు వాగుకు 5,863 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం నుండి గరిష్టంగా 10 వేల క్యుమెక్స్ వరద ప్రవహిస్తుంది. ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగుకు ఎడమ వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 379 క్యూమెక్స్ , కుడి వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 605 క్యూమెక్స్ వరద డిశ్చార్జ్ అవుతుంది. పరివాహక ప్రాంతం, నగరం నుంచి వచ్చే వరద గరిష్ట స్థాయిని దృష్టిలో ఉంచుకుని, మున్నేరు వాగుకు రెండు వైపుల సిమెంట్ కాంక్రీట్ రక్షణ గోడ పనులను ప్రభుత్వం మంజూరు చేసింది. మున్నేరు వాగు వరద ముంపు సమస్యకు శాశ్వత పరష్కారానికి ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రూ.525.36 కోట్ల వ్యయంతో మున్నేరు వాగు కు రెండు వైపుల నిర్మాణం పనులను 2024 మార్చి నెలలో ప్రారంభించారు. మున్నేరు వాగుకు రెండు వైపుల ఖమ్మం రూరల్ మండలంలో 8.5 కిలోమీటర్లు, ఖమ్మం అర్బన్ మండలంలో 8.5 కిలోమీటర్లు మొత్తం 17 కిలోమీటర్లు పొడవున 10-15 మీటర్ల ఎత్తున రి-టైనింగ్ వాల్ తో పాటు-, సర్వీసు రోడ్డు , డ్రైనేజ్ వ్యవస్థ సదుపాయంతో ప్రారంభించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. పనుల నాణ్యతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నది. వరంగల్ కఒ÷ు నిపుణులతో పనుల ప్రమాణాలను తనిఖీ చేయిస్తున్నది. పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ
నిర్మాణ సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నారు. ఖమ్మం అర్బన్ మండలంలో మల్లేమడుగు, దానవాయి గూడెం, బుర్హాన్ పురం, ఖమ్మం గ్రామాలు , ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, గొల్లపాడు, గుడిమల్ల, గుర్రాలపాడు, ఏదులాపురం గ్రామాలకు చెందిన మొత్తం 245.12 ఎకరాల భూసేకరణలో 106.21 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. 138.31 ఎకరాల పట్టా భూమిలో ఇప్పటివరకు 69.12 ఎకరాలను సేకరించడం జరిగింది. భూ సేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతున్నది. నిర్వాసితులకు పరిహారంతో పాటు-, ఇండ్ల స్థలాలు కేటాయించుటకు ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో 139.27 ఎకరాల్లో లే-అవుట్ ను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నది. ఈ లే-అవుట్ నందు 1,666 కుటు-ంబాలకు ఇండ్ల స్థలాలు కేటాయించనున్నారు. అన్ని మౌలిక వసతులతో మోడల్ కాలనీగా ఇది అభివృద్ధి చెందుతుంది. మున్నేరు రీ-టైనింగ్ వాల్ పనులు పూర్తయితే, ఖమ్మం పురోభివృద్ధికి మైలు రాయిగా నిలుస్తుంది. దశాబ్దాల సమస్యను పరిష్కరించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుంది.

## గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా హైదరాబాద్

సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందన్నారు. ఐటీ-, స్లపై
చైన్, ప్రొక్యూర్‌మెంట్, మానవ వనరులు, ఫైనాన్స్, అకౌంటింగ్ తదితర విభాగాల్లో ప్రస్తుతం 1200 మందికి, 2026 నాటికి 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. హైదరాబాద్ గ్లోబల్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు ముఖద్వారంగా ఎదుగుతోందని, ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఫార్మా కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీలు, అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా రూపాంతరం చెందుతోందని వివరించారు. అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూనే సరసమైన ఆరోగ్య సంరక్షణను ప్రపంచానికి అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఐటీ- సలహాదారు సాయికృష్ణ, హెచ్ సీఏ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మైక్ మార్క్, గ్లోబల్ క్యాపబిలిటీ- సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్, హైదరాబాద్ సెంటర్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ తదితరులు పాల్గొన్నారు. హెచ్ సి ఏ హెల్త్‌కేర్ ఓ ప్రముఖ అమెరికన్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రొవైడర్‌గా హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుంది. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ కేపబిలిటీ- సెంటర్‌లో ఆర్టిఫిషియల్ ఇం-టె-లిజెన్స్ , మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, అనలిటిక్స్ రంగాలలో ప్రతిభావంతులను తీర్చిదిద్దడంపై దృష్టి సారించనుంది. కాగా జీసీసీ, హెచ్ సి ఏ హెల్త్‌కేర్ కెపబిలిటీ-
సెంటర్ గ్లోబల్ ఆపరేషన్స్‌కు కీలకమైన హబ్‌గా పని చేస్తుంది. టెక్నలాజికల్ ఆవిష్కరణలను ప్రోత్సహించి అధిక నాణ్యత గల హెల్త్‌కేర్ అందించేందుకు ఈ సెంటర్ దన్నుగా పని చేయనుంది. 2025 చివరి నాటికి హెచ్‌సీఏ హెల్త్ కేర్ గ్లోబర్ కేపబిలిటీ- సెంటర్ హైదరాబాద్‌లో 75 మిలియన్ డాలర్ల పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఒక్క ఏడాదిలోనే 1,200 మందికి ఉద్యోగ అవకాశాలు 2026 నాటికి మరో 3 వేల మందికి జాబ్స్ రానున్నాయి.



## బిసి రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్లు

హైదరాబాద్,సెప్టెంబర్24: బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టి వేసింది. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయిస్తూ ప్రభుత్వం తెస్తున్న జీవోపై హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సరికాదని పిల్ దాఖలు కాగా... బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలో పిటిషనర్లపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో కథనాల ఆధారంగా పిల్ ఎలా వేస్తారని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం పత్రికల్లో వచ్చిన వార్తలను పరిగణలోకి తీసుకోలేమని స్పష్టం చేస్తూ.. రిజర్వేషన్ల అంశంపై దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వుల జారీ చేసింది. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఆదేశాలు ఇవ్వాలని, 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ చేస్తున్న ప్రయత్నాలు అడ్డుకోవాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. రిజర్వేషన్లు 50 శాతానికి మించితే స్థానిక సంస్థల్లో ఇతర వర్గాలకు అన్యాయం జరుగుతుందని పిటిషనర్లు పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇస్తే 50 శాతం దాటు-తుందని.. సుప్రీంకోర్టు తీర్పు, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 50 శాతం మించకూడదని పిటిషన్లు వేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఆ రెండు పిటిషన్లను కొట్టివేసింది.

## ధ్వజారోహణంతో తిరుమల బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ స్వాగతం పలికారు. ఈరోజు రాత్రికి తిరుమలలోనే బస చేయనున్న చంద్రబాబు.. 25న ఉదయం 9.10కి వెంకటాద్రి నిలయానికి చేరుకుని ఏఐ ఇంటిగ్రే-టె-డ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ తదితరాలను ప్రారంభిస్తారు. 9.50 గంటలకు తిరుమల నుంచి బయలుదేరి తిరుపతి చేరుకుంటారు. అనంతరం 10.40కి తిరుగు ప్రయాణమవుతారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

ఉత్తర అంతర కర్ణాటక మీదుగా దక్షిణ ఇంటీ-రియర్ కర్ణాటక వరకు విస్తరించి ఉంది. ఈ ద్రోణి ప్రభావంతో రాబోయే ఐదురోజుల పాటు- ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. రాబోయే 24 గంటల్లో ఉత్తర కోస్తాలోని పార్వతీపురం, శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి జిల్లా ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం వెంబడి బలమైన ఈశాన్య గాలులు వీచే అవకాశముందని తెలిపింది. తీరం ప్రాంతాల వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. తక్కువ ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ పరికరాల వాడకంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కొండా సురేఖ

వరంగల్,సెప్టెంబర్24: వరంగల్ మహానగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కొండా సురేఖ పాల్గొని తీరొక్క పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మ ఎత్తుకున్నారు. బతుకమ్మ ఆటపాటలతో బల్దియా ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణ తల్లి ఫ్లై ఓవర్‌గా తెలుగుతల్లి ఫ్లై ఓవర్

### జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ తీర్మానం

హైదరాబాద్,సెప్టెంబర్24: తెలుగుతల్లి ఫ్లై ఓవర్ పేరును తెలంగాణ తల్లి ఫ్లై ఓవర్‌గా మార్చాలని జిహెచ్ఎంసి నిర్ణయించింది. తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ గా నామకరణం చేస్తూ కార్పొరేషన్‌కు సిఫార్సు చేయాలని జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ- సమావేశం ఆమోదించింది. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన బుధవారం స్టాండింగ్ కమిటీ- సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో జరిగింది. కమిటీ- సమావేశంలో 14 ఎజెండా అంశాలు, 10 టేబుల్ ఐటమ్ లకు స్టాండింగ్ కమిటీ- ఆమోదం తెలిపింది. 'స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణం - సాయి నగర్ ఆర్చ్ నుండి టి.ఐ.ఎఫ్.ఆర్ కాంపౌండ్ వాల్ కల్వర్ట్ వరకు, వార్డు నం.3లోని కృష్ణారెడ్డి నగర్ రోడ్ నం.1, రోడ్డు నం.2, కాప్రా సర్కిల్, చర్లపల్లి లో రూ.285.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించేందుకు కార్పొరేషన్‌కు సిఫార్సు - పరిపాలన ఆమోదం కోరబడింది. సీసీ రోడ్డు నిర్మాణం - అల్వాల్ సర్కిల్ వార్డు నం.133లో హై -టె-న్షన్ లైన్ మార్గంలో వి.బి.ఆర్ గార్డెన్స్ నుండి ఎస్.ఎన్. రెడ్డి ఎన్ క్లేవ్ వరకు 2025-26 ఆర్థిక సంవత్సర నిధులు రూ.450.00
లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మణానికి -టెండర్లు పిలిచేందుకు అనుమతి.ఇచ్చింది. కాప్రా సర్కిల్ వార్డు నం. 2 లో భవాని నగర్ నుండి బావి బజార్ నాలా మీదుగా ఇ.టి.డి.సి నార్త్ కమలా నగర్ నాలా వరకు రూ.395.00 లక్షల వ్యయంతో చేపట్టనున్న 'ఆర్‌సిసి బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి కార్పొరేషన్‌కు సిఫార్సు - పరిపాలన ఆమోదించారు. మల్కాజిగిరి సర్కిల్, డివిజన్ 136లో ఆర్‌కే పురం ÷-లఫ్లైఓవర్ కింద స్పోర్టట్స్ జోన్ ఆపరేషన్, నిర్వహణ బాధ్యతలను అనుభవజ్ఞులైన ఏజెన్సీకి అప్పగించేందుకు - ఆమోదించారు. మూసాపేటలోని కెపిహెచ్‌బి మల్టీపర్పస్ స్పోర్ట్ కాంప్లెక్స్ లో వివిధ స్పోర్టట్స్ కార్యకాలపాలకు యూజర్ చార్జీలు ఫిక్స్ చేయడం కోసం ఆమోదం కొరకు సమర్పణ. బండ్లగూడ మల్టీపర్పస్ స్పోర్టట్స్ స్టేడియంలో అవుట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగుల నియామకానికి అనుమతి కోరింది. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్, స్టాండింగ్ కమిటీ- సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లపై దాగుడుమూతలు

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ శ్రీనివాసగౌడ్



హైదరాబాద్,సెప్టెంబర్24 బీసీ రిజర్వేషన్ల బిల్లు గురించి ఢిల్లీ పెద్దలను సీఎం రేవంత్‌రెడ్డి ఏనాడూ అడగలేదని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు మొదట చట్ట సవరణ అన్నారని.. తర్వాత ఆర్డినెన్స్.. ఇప్పుడు జీవో అంటున్నారన్నారు. బిల్లుల పేరుతో బీసీలను అవమానిస్తే ఊరుకునేది లేదని చెప్పారు. 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలు అడగకపోయినా.. కాంగ్రెస్ పార్టీయే హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుపై ఆ పార్టీ మోసం చేస్తోందని దుయ్యబట్టారు. ఈ అంశం విద్య, ఉద్యోగాల్లో లక్షల మంది జీవితాలతో ముడిపడి ఉంది. జీవో ఇచ్చి కేవలం రాజకీయ పదవులకే సరిపెడితే ఊరుకునేది లేదు. రాజకీయ పదవుల్లోనూ బీసీలకు పూర్తి న్యాయం చేయలేదు. బిల్లు ఆమోదం కోసం ఢిల్లీలో ధర్నాలు చేశారు. కానీ.. ఎవరినీ అడగలేదు. విజయోత్సవ సభ పెడుతున్నామని ఎందుకు వెనక్కి తగ్గారని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. మీడియా సమావేశంలో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూధనాచారి తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో గుర్తింపు యూనియన్ ఎన్నికలు





## ఐ ఎన్ టి యుసి, బిఎంఎస్ మధ్య గట్టి పోటీ

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి రామగుండం గుర్తింపు యూనియన్ ఎన్నికలు ఈనెల 25న జరుగుతున్నాయి. గురువారం ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు జరిగే ఎన్నికల్లో 212 మంది ఉద్యోగులు ఓటు వేస్తారు. ఈ ఎన్నికల్లో ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్, బిఎంఎస్ సిఐటియు పోటీ చేస్తున్నాయి. 60 శాతం పైగా ఓట్లు ఆ యూనియన్ కు రెండు ఎన్బిసి సభ్యులు ఎంపిక చేసుకునే అవకాశం ఉంది. తక్కువ వస్తే రెండవ యూనియన్ కు ఒక ఎన్బిసి మెంబర్ పదవి ఇవ్వాల్సి ఉంటుంది. మూడేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో ఐఎన్టీయూసీ 60% పైగా ఓట్లు తెచ్చుకొని ఘన విజయం సాధించి రెండు ఎన్బిసి మెంబర్లు సాధించింది. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య బాగా తగ్గిపోవడంతో 60 శాతం ఓట్లు రావడం కష్టంగా మారింది. అయితే ఐఎన్టీయూసీ తమకు 60 శాతం పైగా ఓట్లు వస్తాయని గట్టి ధీమాతో ఉంది . ఐఎన్టీయూసీ సెంట్రల్ ఎన్బిసి మెంబర్ బాబర్ సలీంపాషా నేతృత్వంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలు జరుగుతున్నాయి. గత వారం రోజులుగా ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేశారు. డిపార్ట్మెంట్ల వారీగా విందు భోజనాలు ఏర్పాట్లు చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే బిఎంఎస్ కూడా ఈసారి గట్టిగా ప్రయత్నిస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో తామ గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తుంది. వరుసగారు సంవత్సరాలు అధికారంలో ఉన్న ఐఎన్టీయూసీ ఏమి చేయలేదని పిఆర్పి రావడానికి కారణం బి ఎం ఎస్ మాత్రమేనని ప్రచారం చేస్తుంది. యువ ఉద్యోగులపై బిఎంఎస్ ప్రత్యేక దృష్టి సారించింది ఎన్నికల్లో గెలిస్తే వారికే నాయకత్వ బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉంది. విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ అందర్నీ కలుసుకుంటూ ఇల్లు ఇల్లు తిరుగుతూ కరచాలనం పేరుతో విభిన్న ప్రచారాలు చేస్తున్నారు. బి ఎం ఎస్ అగ్ర నాయకులకు కూడా ఈసారి ఎన్నికల్లో గెలిచేలా తమ వంతు కృషి చేస్తున్నారు. సిఐటియు ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తున్నప్పటికీ పెద్దగా ప్రభావం చూపించడం లేదు. సిఐటియు నాయకులు అంతా రిటైర్ కావడంతో క్యాడర్ బాగా తగ్గిపోయింది. ఎన్నికల్లో గెలుపు ఎవరిది అనే అంశంపై ఐ ఎన్ టి యు సి దే అని ఎక్కువగా వినిపిస్తున్నప్పటికీ, బి ఎం ఎస్ గట్టి పోటీ ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అయితే ఈ యూనియన్ ఎన్నికల్లో 60 శాతం ఓట్లు ఏ యూనియన్ కు రావు అని అంటున్నారు.

# పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట

## నియోజకవర్గ అభివృద్ధికి1026 కోట్ల అభివృద్ధి నిధులు

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబర్ 24:

15ఏళ్ళు అధికార పార్టీలో ఎమ్మెల్యేగా ఉండి అవినీతి అక్రమాలతో, చిల్లర పనులు.. చిలిపి చేష్టలతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై 46మంది కల్యాణలక్ష్మి,లబ్ధిదారులకు రూ.46.05.336విలువగల చెక్కులను, 32మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్దిదారులకు రూ.12.51లక్షల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి 15ఏళ్ళు ఎమ్మెల్యేగా అధికార పార్టీలో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి ఎంచేశారో ఆత్మవిమర్శ చేసుకొ వాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి తినుడు. తాగుడు, ఎగురుడు, చిల్లర పనులు, చిలిపి చేష్టలతో, అవినీతి, అక్రమాలతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని బ్రస్టు పట్టించారాని ఆరోపించారు. పనులు, పదవులు, పథకాలు అమ్ముకొన్న వారు నేడు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని, ఎమ్మెల్యే 'ఎవరూ అంటే తలదించుకునే పరిస్థితి తెచ్చిన వారు పనిలేని, పసిలేని చౌకబారు విమర్శలను పట్టించుకోవద్దని అన్నారు. నియోజకవర్గంలో జారిగే అభివృద్ధి పనులు వారి కళ్ళకు కనిపించడం లేదని అన్నారు, 21 నెలలోనే 1026కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చానని, ఆ అభివృద్ధి పనుల వివరాలను ప్రజల ముందు పెట్టానని అందులో ఏ ఒక్కటి తప్పని నిరూపించిన దానికి పూర్తి బాధ్యత నాదేనాని తెలిపారు. ఈ 1026కోట్ల అభివృద్ధి నిధులు కేవలం జనవరి 2024 నుండి ఇప్పటి వరకు మంజూరు అయినవి మాత్రమే నని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు



అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని అందుకు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అవినీతికి ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు, ఆడపిల్లల తల్లిదండ్రులు పెళ్లి చేసిన వెంటనే దరఖాస్తు చేసుకుంటే 3నెలల్లో చెక్కు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక దృష్టితో రఘునాథపల్లి మండలాన్ని అభివృద్ధి చె స్తున్నాని తెలిపారు, కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్, ప ణి కిషోర్, ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాస్, వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ బాసు మియా, పర్ష సిద్దేశ్, తోటకూర రమేష్, బి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను దగా చేసిన రాష్ట్ర ప్రభుత్వం - సింగరేణి

**26 న ఎమ్మెల్యే కార్యాలయం వద్ద భారీ ధర్నాను జయప్రదం చేయాలి.**
**మల్లెల రామనాదం, భూక్యా రమేష్ పిలుపు.**
**కేవలం రూ 500 పెంచి చేతులు దులుపుకున్నారు**
**నోరు మెదపని ఎంఎల్ ఎం లు**
**గత సంవత్సరం పాలాభిషేకాలు చేయించుకున్న ఎమ్మెల్యేలకు - ఈ సంవత్సరం తద్దినాలు పెట్టాలా!**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /24 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి లో ప్రకటించిన లాభాల వాటాలో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులను దగా చేసిందని కేవలం 500 రూపాయలు పెంచి, చేతులు దులుపుకుందని కాంట్రాక్టార్మికుల వేతనాల పెంపుదల ప్రస్తావన చేయలేదని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘ ల జేఏసీ నాయకులు మల్లెల రామనాథం , భూక్య రమేష్(సిఐటియు) విమర్శించారు..

నేడు సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల వద్ద జేఏసీ నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాభాల బోనస్ లో 20000 ఇచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని దశల వారి ఆందోళన పోరాటాల్లో భాగంగా 26వ తేదీన కొత్తగూడెం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద క్యాంపు కార్యాలయం వద్ద భారీ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కాంట్రాక్టు కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి ప్రకటన కోసం ఎంతో ఆశతో ఎదురుచూసిన కాంట్రాక్టు కార్మికులకు నిరాశే ఎదురైందన్నారు. బోనస్ చట్టం ప్రకారం చూసిన లాభాల్లో ఉన్న కంపెనీలు కాంట్రాక్ట్ కార్మికులకు 20 శాతం వరకు బోనస్ చెల్లించాలన్నారు. అలా చెల్లించినాకూడా ప్రతి కాంట్రాక్ట్ వర్కర్ కి 20 వేల రూపాయలు లాభాల వాటా వస్తుందనీ అన్నారు . గతంలో అనేకమార్లు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై బాధలపై సానుభూతి పలుకులు పలికిన ఇందన శాఖ మంత్రి బట్టి విక్రమార్క గారు గానీ, జీతాలు పెంచుతామని హామీలు ఇచ్చి గెలిచిన కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు గానీ ముఖ్యమంత్రి పక్కనే కూర్చొని ఒక్క మాట కూడా మాట్లాడకుండా బెల్లం కొట్టిన రాయిలా ఉండిపోయారనీ విమర్శించారు. కాంట్రాక్టు కార్మికులలో ఏమి చేసిన మేమే చేయాలంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్న గుర్తింపు , ప్రాతినిధ్య సంఘాల నాయకులు కూడా ఒక్క మాట కూడా మాట్లాడకుండా తలకాయలు ఊపుకుంటూ వచ్చారనీ ఎద్దేవ చేశారు.

సింగరేణి యాజమాన్యం దగ్గర నుండి కోట్ల రూపాయల దండుకుంటున్న ఎమ్మెల్యేలు తమ డబ్బుల కోసం కాంట్రాక్టు కార్మికుల ప్రయోజనాలను తాకట్టు పెట్టారనీ అన్నారు. ఇది 36వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను మరోసారి మోసం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల యొక్క శ్రమతో రక్తంతో 6395 కోట్ల రూపాయలు లాభాలు అర్జించిన సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి ఆ కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించడానికి చేతులు రాకపోవడం దుర్మార్గమన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల లేకుండా ఒక్క రూపాయి కూడా లాభాలను సాధించలేని సింగరేణి యాజమాన్యం ఆ కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో సరైన వాటా ఇవ్వకుండా వేతనాలు పెంచకుండా కార్మిక చట్టాలు అమలు చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నదనీ ఆవేదన వ్యక్తం చేశారు

నెల రోజుల్లో వేతనాలు పెంచుతామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం 20 నెలలు గడిచినప్పటికీ నేటికీ వేతనాలు పెంచక పోవడం, వీరి శ్రమతోటి వచ్చిన లాభాల నుండి కూడా సముచిత స్థాయిలో ఇవ్వకపోవడంతో కాంట్రాక్టు కార్మికులు తీవ్ర అసంతృప్తి అలుముకొంటుందనీ అన్నారు. ఇటీవల ప్రజా భవన్ ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో సైతం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు వేతనాలు పెంచుతామని,లాభాల వాటా పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ ఆ దిశగా ఎలాంటి చర్యలు కూడా తీసుకోవడం. గత సంవత్సరం కాంట్రాక్ట్ కార్మికులతో పాలాభిషేకాలు చేయించుకున్న ఎమ్మెల్యేలు స్పందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, కోల్ బెల్ట్ ఎంఎల్ ఎ స్పందించి లా భాల వాటాను పునః సమీక్షించి కాంట్రాక్ట్ కార్మికులకు సముచితమైన లాభాల వాటాను ఇప్పించాలని, జి.ఒకి అదనంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు .లేనియెడల గత టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎంఎల్ ఎ లకు పట్టిన గతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి , ఎమ్మెల్యేలకు పడుతుందని హెచ్చరిక చేశారు

## పాలిటెక్నిక్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు.

మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 24/అక్షరం న్యూస్ :-కేసముద్రం పాలిటెక్నిక్ కళాశాలలో బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించారు.విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి సంప్రదాయ పాటలు పాడుతూ కళాశాల ప్రాంగణాన్ని సందడిగా మార్చారు. తెలంగాణ ఆడబిడ్డల ఆరాధ్యదేవతగా భావించే బతుకమ్మ చుట్టూ విద్యార్థులు ఉత్సాహంగా ఆడిపాడారు. ఎస్బీటెట్ ఆదేశాల మేరకు ఈ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. నర్సయ్య,కళాశాల లెక్చరర్లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని,ఐక్యత, స్నేహభావం,సంతోషానికి ప్రతిరూపమని ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. నర్సయ్య పేర్కొన్నారు.అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అంతా కలిసి బతుకమ్మ ఆడి కళాశాల వాతావరణాన్ని ఆనందోత్సవాలుగా మార్చారు.



# ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు



**మద్నూర్ /సెప్టెంబర్ 24 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధికి, నియోజక వర్గ నిరోద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ఢిల్లి పర్యటన భాగంగా మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం రోజున కేంద్ర గ్రామీణ అభివృద్ధిక %ఽ% కమ్మయూనికేషన్ సహాయ మంత్రి డా. పేమ్మసాని చంద్ర శేఖర్ గారిని కలిసి నియోజక వర్గం అభివృద్ధికి కొరకు గ్రామ స్థాయిలలో ప్రజలకు అవసరమగు సౌకర్యాలు, బి. యస్. యన్. యల్. టవర్లు మంజూరు చేసి యువతకు టెలికం రంగంలో ఉపాధి కల్పించాలని కోరారు. జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు యొక్క విన్నపన్ని కేంద్ర మంత్రి తక్షణమే స్పందించి గ్రామాల అభివృద్ధికి కొరకు సహాకారం అందిస్తానని తెలిపారు. జుక్కల్ నియోజక వర్గం కు 3 బి. యస్. యన్. యల్. టవర్లు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే కాంతారావు ప్రత్యక దృష్టితో జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి తో పాటు ఆయా రంగాలలో యువతకు స్కిల్స్ డౌలప్మెంట్, ఉపాధి కల్పించే విధంగా కృషి చేయడం జరుగుతుంది. ఎమ్మెల్యే కాంతారావు తో పాటు యన్. ఆర్. ఐ మరియు ఓవర్సీస్ కాంగ్రెస్ నాయకుడు బుజం గారి భాస్కర్ రెడ్డి, ఉన్నారు.

## బాధిత రైతులకు అండగా నిలుస్తాం.

## సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/(, అక్షరం న్యూస్ ) సెప్టెంబరు 24:**

రైతులపై ఆక్రమంగా దౌర్జన్యానికి పాల్పడుతున్న పొట్లపల్లి కళాధర్ రావుకు చెందిన, గుండాల అగడాలను అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. మండలంలోని ఆశ్వరావుపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 217లో గల వ్యవసాయ భూమిలో మండల ఎల్లయ్య, మండల వెంకటయ్య కుటుంబాలు సుమారు 70 సంవత్సరాల నుండి వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి ఇదే గ్రామానికి చెందిన పొట్లపల్లి కళాధర్ రావు కుటుంబ సభ్యులు ఈ భూమిని ఆక్రమించుకోవడానికి యత్నిస్తున్నారు.దీంతో బాధితులు సిపిఎం జిల్లా కమిటీని ఆశ్రయించగా, సి పిఎం బృందం బుధవారం ఆశ్వరావుపల్లికి చేరుకొని బాధిత రైతులకు సంబంధించిన వ్యవసాయ భూమిని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ 217 సర్వే నెంబర్లో గల భూమితో ఎలాంటి సంబంధం లేని పొట్లపల్లి కళాధర్ రావు కుటుంబ సభ్యులు, అతనికి సంబందించిన గుండాలు పేద రైతులకు చెందిన సాగు చేసిన పంటలను. మోటారు పైపు లైన్లను ద్వంసం చేస్తూ భయాభ్రాంతులకు గురి చేయడం ఎంత వరకు సమంజనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి సర్వే నిర్వహించేటట్లు చర్యలు తీసుకొని పేద రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, బెదిరింపులకు పాల్పడుతున్న కళాధర్ రావు కుటుంబ సభ్యులపై పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైత లకు అండగా ఉంటూ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు, బొట్ల శేఖర్, భూక్య చందు, గంగాపురం మహేందర్, పొదల నాగరాజు, కడారి అంజనేయులు, ఐల మ్మ, శాగ సాంబరాజు, నర్సయ్య, బుచ్చయ్య, శ్రీనివాస్, సమ్మయ్య, అనిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ నాయకులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్ 24:**

మండలంలో ని కన్నాయిపల్లి గ్రామానికిచెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ జిల్లా యువజన నాయకులు లోనే శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన బిఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు మంతపూరి ఎల్లయ్య, మల్కాపురం భాస్కర్, నలుగురి భాస్కర్, దాస్ భాస్కర్, మంతపురి హరీష్, గంధవల సురేష్, రామగోని రవి, ఎర్రబెల్లి యాదగిరి తదితరులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే కడియం పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చె యాలనీ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మాజీ జెడ్పిటిసి లింగాల జగదీష్ చంద్ర రెడ్డి కన్నయపల్లి కాంగ్రెస్ ముఖ్య నాయకులు మంతపూరి అనిల్, ఉపేందర్, బాష్పాక కుమార్, స్వామి, పొన్న కుమార్ స్వామి. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పి హెచ్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 24(అక్షరం న్యూస్)**

ఓదెల ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నాపలువుజిమాట్లాడుతూ ప్రపంచం లోనే పూలను పూజిస్తూ పూలతో జరుపుకునే అతిపెద్ద పండుగ తెలంగాణ బతుకమ్మ పండగ అని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ అని తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది అని అన్నారు. మన సంస్కృతి ని కాపాడుకోవడంలో భాగంగా ఈరోజు ఈ పండుగ సంబరాలు జరుపుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణవేణి రాజ్యలక్ష్మి సమ్మక్క ఫర్వీన తోపాటు ఏఎన్ఎంలు ఆశ లు పాల్గొన్నారు



# ట్రంప్తో పాక్ ప్రధాని భేటీ.. వీడియో వైరల్



ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం 80వ సెషన్ సందర్భంగా పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో భేటీ అయ్యారు. న్యూయార్క్ అరబ్ ఇస్లామిక్ దేశాల నేతలకు ట్రంప్, ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీ సంయుక్తంగా ఇచ్చిన విందులో ఈ సమావేశం జరిగింది. అయితే షరీఫ్ కార్యాలయం విడుదల చేసిన ప్రకటన ప్రకారం ఈ సంభాషణ కేవలం 36 సెకన్లపాటు మాత్రమే కొనసాగిందని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు చూస్తే అర్థమవుతుంది. అనధికార సంభాషణ ఈ సమావేశం ముగిసిన తర్వాత పాకిస్తాన్ ప్రధాని ట్రంప్తో 'అనధికారిక సంభాషణ'లో పాల్గొన్నారని తెలుస్తోంది.

పాకిస్తాన్ ప్రతినిధి బృందానికి షరీఫ్ నేతృత్వం వహించారు. ఆయన వెంట డిప్యూటీ, విదేశాంగ మంత్రి మొహమ్మద్ ఇషాక్ దార్, ఇతర మంత్రులు, సీనియర్ అధికారులు ఉన్నారు. గతవారం పాకిస్తాన్ మీడియా వారి ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ కూడా ఈ సమావేశంలో షరీఫ్తో పాటు వెళ్తారని నివేదించినప్పటికీ మునీర్ ఈ సమావేశానికి హాజరుకాలేదు. గతంలో పాక్-అమెరికా మధ్య బంధం సరిగ్గా లేకపోయినప్పటికీ ఈమధ్యకాలంలో ఈ రెండు దేశాలమధ్య భాగస్వామ్యం పెరుగుతోంది.

# హెచ్-1 బీ వీసా కొత్త ఫీజులు భారీగా లేఆఫ్స్







2025లో అమెరికా టెక్ పరిశ్రమ మరల గట్టి దెబ్బ తగిలింది. ఇప్పటికే కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతికతల కారణంగా ఉద్యోగాలు తగ్గుతున్న సమయంలో, :హెచ్-1 బీ వీసా కొత్త ఫీజుల పెంపు పరిస్థితిని మరింత క్లిష్టం చేసింది. తాజాగా అమలైన ఆర్డర్ ప్రకారం :హెచ్-1 బీ వీసా ఫీజులు 50 శాతం పెరిగి 1,00,000 డాలర్లకు చేరాయి. ఇది ఇప్పటివరకు ఉన్న స్థాయికి రెండింతలుగా ఉంది. ఈ చర్య ప్రధానంగా అమెజాన్, ఆపిల్, మైక్రోసాఫ్ట్, మెటా వంటి టెక్ దిగ్గజాలు విదేశీ కార్మికులను :హెచ్-1 బీ వీసాల ద్వారా నియమించుకోవడాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. భారతీయ ఐటీ నిపుణులు ఈ పరిణామాల వల్ల తీవ్రమైన ప్రభావానికి లోనవుతున్నారు, ఎందుకంటే అమెరికాలో ఉద్యోగ కోతలు పెరుగుతున్న సమయానికి కొత్త :హెచ్-1 బీ వీసా ఫీజులు కూడా మోసేలా ఉన్నాయి.

గమనించదగ్గ విషయం ఏమిటంటే, ఈ కొత్త నిబంధనలు ఇప్పటికే :హెచ్-1 బీ వీసా పొందినవారికి లేదా రిన్యూవల్ దరఖాస్తులకు వర్తించవు. కానీ, కొత్త ఉద్యోగ దరఖాస్తు చేసే వారికి ఇది పెద్ద ఆర్థిక భారంగా మారుతుంది. గూగుల్ ఇప్పటికే 200 మందికి పైగా కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించింది, వీరు మోడళ్ల శిక్షణ కోసం పనిచేసేవారే. ఒరాకిల్, సియాటెల్లో 101 మందిని కలిపి వందల మందిని తొలగించింది. సేల్స్ఫోర్స్, ఇంటెల్ వంటి కంపెనీలు కూడా వేలాది ఉద్యోగాలను కోల్పోయాయి. కొత్త :హెచ్-1 బీ ఫీజుల పెంపు వల్ల టెక్ కంపెనీలు అమెరికాలో కొత్త ఉద్యోగులను నియమించడంలో ఆర్థిక భారాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఫలితంగా, కంపెనీలు రిమోట్ ఉద్యోగులను నియమించడం లేదా భారత్ వంటి ఇతర దేశాల్లో కార్యాలయాలను విస్తరించడం ఎక్కువగా ఆలోచిస్తాయి. దీని వల్ల ఆఫ్షోరింగ్ ధోరణి మరింత వేగంగా అభివృద్ధి చెందుతుంది.

భారతీయ ఐటీ సంస్థలకు

ఇలా అమెరికా, భారతీయ టెక్ పరిశ్రమలకు దీర్ఘకాల ప్రభావం ఏర్పడే అవకాశం ఉంది. అమెరికన్ ఉద్యోగులు తాత్కాలికంగా రక్షణ పొందినా, కంపెనీలు ఖర్చులను తగ్గించేందుకు వెలుపల అవకాశాలను అన్వేషించవచ్చు. అదే సమయంలో, భారతీయ ఐటీ సంస్థలకు అమెరికా కంపెనీల నుండి మరిన్ని ప్రాజెక్టులు రావచ్చు. కానీ, అమెరికాలో పని చేయాలనుకునే భారతీయ యువ ఇంజనీర్ల కోసం ఈ నిర్ణయం వారి కలను మరింత దూరం చేస్తోంది.

# ఆరనిజ్వాలగా లడఖ్.. పోలీస్ వాహనానికి నిప్పు





రాష్ట్రహోదా కోరుతూ లడఖ్ లో బుధవారం చేపట్టిన నిరసనలు కాస్త హింసాత్మకంగా మారాయి. పోలీసులపై రాళ్లు రువ్విన ఆందోళనకారులు. దీంతో పోలీసులు, ఆందోళనకారులు మధ్య జరిగిన గొడవలో పోలీసు వాహనానికి నిరసనకారులు నిప్పంటించారు. వందలాదిగా లేహ్ సిటీ వీధుల్లోకి వచ్చిన ప్రజలు రాష్ట్రహోదా.. రాజ్యాంగభద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. బుధవారం పూర్తిస్థాయి బంద్ కు పిలుపునిచ్చిన లడఖ్ వాసులు గతకొంతకాలంగా నిరాహార దీక్షలు చేపట్టారు. అంతేకాక బీజేపీ కార్యాలయంపై దాడి చేశారు. పోలీసులపై రాళ్లు రువ్వి, వారి వాహనాన్ని తగులబెట్టారు. పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టేందుకు వారిపై టియర్ గ్యాస్ ప్రయోగించి, లాఠీఛార్జ్ చేశారు.

**నిరుద్యోగుల ఆందోళన జాబ్ క్యాలెండర్ విడుదల డిమాండ్**
**మూడేళ్లుగా కొనసాగుతున్న ఆందోళనలు**

గతమూడేళ్ల నుంచి కేంద్ర పాలనకు వ్యతిరేకంగా లడఖ్ ప్రజలు రోడ్లపైకి వచ్చి రాష్ట్రహోదా కల్పించాలని కోరుతున్నారు. తమ భూభాగం, సంస్కృతి, వనరులకు రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో లడఖ్ ప్రతినిధులను అక్టోబరు 6న సమావేశానికి ఆహ్వానించింది కేంద్ర ప్రభుత్వం. ఆ రాష్ట్రం ఏర్పాటుకు ప్రజల డిమాండ్లపై చర్చలను పునఃప్రారంభనుంది.

## ఉద్యోగులకు భారతీయ రైల్వే గుడ్న్యూస్ ..

ఉద్యోగులకు భారతీయ రైల్వే తీపికబురు చెప్పింది. దీపావళి సందర్భంగా ఉద్యోగులకు 78 రోజుల ఉత్పత్తి ఆధారిత బోనస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ మంగళవారం సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 10.91లక్షల మంది ఉద్యోగులకు రూ.1865.68 కోట్ల బోనస్ చెల్లించనున్నది. ఈ సందర్భంగా కేంబినెట్ బిహార్లో పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. తర్వలోనే బిహార్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రూ.2,192 కోట్లతో రైల్వే డబ్లింగ్కు కేబినెట్ గ్రీన్సిగ్నల్ ఇచ్చింది. భక్తియార్పూర్-రాజ్గిర్-తిలయ్యా రైల్వేలైన్కు ఆమోదించింది.

అలాగే, రూ.3,822.31 కోట్లతో నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఇదిలా ఉండగా.. గతేడాది దాదాపు 11 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు కేంద్రం బోనస్ ఇచ్చింది. మోదీ ప్రభుత్వం రైల్వే ఉద్యోగులకు రూ.2,029 కోట్ల బోనస్ను ఆమోదించింది. అర్హత కలిగిన రైల్వే ఉద్యోగికి 78 రోజులకు గరిష్టంగా రూ.17,951 చెల్లించనున్నారు. ఈ మొత్తాన్ని వివిధ రకాల రైల్వే ఉద్యోగులకు ఇవ్వనున్నారు. ఇందులో ట్రాక్ మెయింటెయినర్లు, లోకోమోటివ్ పైలట్లు, రైలు మేనేజర్లు (గార్డులు), స్టేషన్ మాస్టర్లు, సూపర్వైజర్లు, టెక్నీషియన్లు, టెక్నీషియన్ హెల్పర్లు, పాయింట్స్మెన్, మినిస్టీరియల్ సిబ్బంది, ఇతర గ్రూప్ సీ ఉద్యోగులు ఉన్నారు. 2024-25 సంవత్సరంలో రైల్వేల పనితీరు చాలా బాగుంది. రైల్వేలు రికార్డు స్థాయిలో 1614.90 మిలియన్ టన్నుల సరుకును.. దాదాపు 7.3 బిలియన్ల ప్రయాణికులను రవాణా చేశాయని ప్రభుత్వం తెలిపింది. నేషనల్ షిప్ బిల్డింగ్ మిషన్కు కేంద్ర మంత్రి కూడా ఆమోదం తెలిపారని వైష్ణవ్ వెల్లడించారు.

భారతదేశంలో మొదటి రైలు ఎప్పుడు నడిచింది?

భారతదేశంలో మొట్టమొదటి రైలు 1837లో మద్రాసులోని రెడ్ హిల్స్ నుండి చింతద్రిపేట్ వంతెన వరకు, విలియం అవేరీ తయారుచేసిన రోటరీ స్టీమ్-ఇంజిన్ లోకోమోటివ్ తో నడిచింది. అయితే, 1853 ఏప్రిల్ 16న బొంబాయి (ప్రస్తుతం ముంబై)లోని బోరి బందర్ నుండి థానే వరకు నడిచిన మొదటి ప్యాసింజర్ రైలు, భారతీయ రైల్వే చరిత్రలో ఒక మైలురాయి.

భారతదేశంలో ఎన్ని రైల్వే డివిజన్లు ఉన్నాయి?

ప్రపంచంలోని అతిపెద్ద రైలు నెట్వర్క్లలో ఒకటైన భారతీయ రైల్వేలు, 2022 నాటికి దాని 19 రైల్వే జోన్లు మరియు 68 డివిజన్లలో 123,236 కిలోమీటర్లు విస్తరించి ఉన్నాయి. ఏప్రిల్ 14, 1951న స్థాపించబడిన దక్షిణ జోన్ మొదటగా కార్యాచరణలోకి వచ్చింది.

# గ్రీన్ భద్రాద్రి సేవలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలి



ధనియాల వెంకటేశ్వర్లు యం.ఆర్.ఓ.

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 24/ అక్షరం న్యూస్ :**

భవిష్యత్తు మానవాళి మనుగడకు, అధిక ఉష్ణోగ్రతల నియంత్రణకు, వాతావరణ సమతుల్యతకు, కాలుష్యనివారణకు మొక్కలు నాటడమే సరియైన పరిష్కారం. అటువంటి మొక్కలు నాటుతూ, వాటి సంరక్షణే పరమావధిగా పనిచేస్తున్న గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం అని భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తెలియజేసారు. ఈరోజు స్థానిక యం.ఆర్.ఓ. ఆఫీస్ నందు, గ్రీన్ భద్రాద్రి వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గ్రీన్ భద్రాద్రి వారు పద్నాలుగు సంవత్సరాలుగా మొక్కలు నాటడం, వాటిని సంరక్షిస్తూ భద్రాచలం ప్రజలకు వేసవి తాపాన్ని కొంతవరకు తగ్గించారని, భవిష్యత్తులో వీరి సేవలు భద్రాచలానికే పరిమితం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింపచేయాలని, ఇంత చక్కటి కార్యక్రమాలను బాధ్యతగా నిర్వర్తిస్తున్న గ్రీన్ భద్రాద్రి వారికి మా యొక్క సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, తిప్పన సిద్దులు మాస్టార్, గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షులు యేగి సూర్యనారాయణ, ఫాస్ట్ ప్రెసిడెంట్ పల్లింటి దేశప్పు, కామిశెట్టి కృష్ణార్జునరావు, గంగాధర వీరయ్య, డా. శివరామకృష్ణ ప్రసాద్, బిర్రు సుధాకర్, రామరాజు , ఆర్.ఐ. నరసింహ రావు, సీతామహాలక్ష్మి, ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత మండపంలో నాగాసీతారాములు పూజలు

**అమ్మ దయతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలి**
**టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/25 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:


శ్రీనగర్ కాలనీ నందు మండపంలో కొలువుదీరిన దుర్గామాతను టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు దర్శించుకున్నారు . ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు . అనంతరం నాగాసీతారాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో , ఆయురారోగ్యాలతో , అష్టఐశ్వార్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు . అనంతరం నిర్వాహకులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు . ఈకార్యక్రమంలో ఓబిసి పట్టణ అధ్యక్షులు అమడగాని.జయప్రకాష్, ఓబీసీ జిల్లా సెక్రెటరీ బొబ్బల.వెంకట్ యాదవ్,మైనారిటీ టౌన్ సెక్రటరీ ఖాదర్ భాయ్,యువజన నాయకులు బన్ను,రాజగోపాల్ స్థానిక కమిటీ నిర్వాహకులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ములుగులో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన



**ములుగు జిల్లా/24 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:**

ఆదివాసీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తెలిపారు. ములుగు జిల్లా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. అనంతరం బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆలయ అభివృద్ధి బాధ్యతతో కూడిన భావోద్వేగమని పేర్కొన్నారు. ఈ పనులతో మంత్రి సీతక్కతోపాటు తన జన్మ ధన్యమైనట్లేనన్నారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసుల కుంభమేళా 'మేడారం జాతర'కు మాత్రం ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ జాతరకు జాతీయ హోదా గుర్తింపు ఇవ్వాలని, ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పాల్గొన్న మంత్రులు పొంగులేటి, సీతక్క, , సురేఖ , లక్ష్మణ్ , ఎంపీలు బాలరామ్ నాయక్ , కడియం కావ్య , ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి , కడియం శ్రీహరి , రేవూరి ప్రకాష్ రెడ్డి , నాగరాజు , మురళి నాయక్ ,గండ్ర. సత్యనారాయణ, కోరం కనకయ్య , మాలోత్ రాందాస్ నాయక్ , తెల్లం వెంకట్రావు , పాయం వెంకటేశ్వర్లు , జారె.ఆదినారాయణ ,వెడ్మా.బొజ్జి ,టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు .



# పంచాయతీల్లో నిధుల కటకట

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 24(అక్షరం న్యూస్)**

ఓదెల మండల వ్యాప్తంగా 22 గ్రామపంచాయతీలు ఉన్నాయి పల్లెల్లో బతుకమ్మ, దసరా పండగ ఏర్పాట్ల నిర్వహణ పంచాయతీ కార్యదర్శులకు కష్టతరంగా మారుతోంది. పండగ నిర్వహణకు సంబంధించి నిధులు రాకపోవడం మండల వ్యాప్తంగా ప్రధాన సమస్యగా మారింది. సర్పంచ్ ల పదవీకాలం ముగిసి వచ్చే ఫిబ్రవరితో రెండేళ్లు కావస్తోంది. గడిచిన పందొమ్మిది నెలలుగా ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలోనే గ్రామ పంచాయతీల పాలన కొనసాగుతోంది. రోజువారీగా ఎదురయ్యే సమస్యలు,సవాళ్లకు సరైన సమాధానం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో దొరకలేదన్న విమర్శలు క్షేత్ర స్థాయిలో వెల్లువెత్తడం సాధారణంగా మారిపోయింది. దీనికి ప్రధాన కారణం రెండేళ్లుగా నిధులు సమకూరపోవడం,ఆశించిన స్థాయిలో గ్రామ స్థాయి అభివృద్ధి జరగకపోవడం అసలు కరంగా తెలుస్తోంది.

**పైసలెట్ల...ఖర్చులెవరు పెట్టాలే...**

గ్రామ పంచాయతీలో నిధులు అరకొరా అయిన లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు బెంభేలెత్తుతున్నారు. గ్రామాల్లో కొడుతున్న వర్షాలతో దాదాపు అన్ని వాడల రోడ్లు బురదమయ్రంగా మారి అక్కడక్కడ పెద్ద మొత్తంలో గుంతలు సైతం ఏర్పడ్డాయి. వీటికి పెద్ద మొత్తంలో మొరం పోయాల్సి వస్తుంది. చాలా చోట్ల వెలగని లైట్లను సరిచేస్తూనే గ్రామం మొత్తం వీధి లైట్లను ఏర్పాటు చేయాలి. బతుకమ్మ ఆడే ప్రాంతాలు చెరువు, కుంటల ప్రదేశాల్లో మొరం పోసి చదును చేయాలి. డీజే లాంటివి ఈ ఖర్చుకు అదనంగా ప్రతీ గ్రామంలో చేయాల్సి ఉంటుంది.వీటికి దాదాపు రూ. 25 వేల నుంచి 50 వేల వరకు జీపీని బట్టి ఖర్చు అయ్యే అవకాశం ఉంది. ఐతే ఎన్నికలు త్వరగా జరుగుతాయని ఆశించిన కార్యదర్శులకు నిరాశే మిగిలింది. రెండేళ్లుగా జీపీల నిర్వహణ, పండగల కోసం అప్పులు చేయడంతో పాటుగా సొంత డబ్బులు వెచ్చించిన కార్యదర్శులకు ఈ ఏడాది బతుకమ్మ, దసరా తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తోంది.

**పంచాయతీ కార్యదర్శులపై ఖర్చుల భారం**


గ్రామ పంచాయతీలో నిధులు లేక పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఖాతాల్లో డబ్బులు లేక, అత్యవసర పనులకు ఖర్చు చేయలేక సతమతమవుతున్నారు. పైపుల లీ కేజీ మరమ్మతు, పంచా యతీ ట్రాక్టర్ నెలవారీ బ్యాంకు ఇన్స్టాల్మెంట్, గ్రామా ల్లో విద్యుత్ దీపాలు, నెలనెలా విద్యుత్ బకాయిలు.. ఇవన్నీ కచ్చితంగా చెల్లించాల్సిందే. ఇప్పటికే ఒక్కో గ్రామ పంచాయతీ రూ. యాభై నుంచి రూ.2 లక్షల వరకు అప్పు చేసి చెల్లిస్తున్నారు. పంచాయతీల భారమంతా కార్యదర్శులపైనే పడుతోంది. అయితే ఇటీవల జరిగిన పంచాయతీ కార్యదర్శుల మీటింగ్లో ఇకనుండి గ్రామ పంచాయతీలకు తమ సొంత డబ్బును ఉపయోగించేదని సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు తెలుస్తుంది.

**నిర్ధిష్ట జాబ్ చాట్ లేని ఉద్యోగాలు**

(ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఒక నిర్దిష్టమైన జాబ్ చాట్ అనేది ఉంటుంది, కానీ మా పంచాయతీ కార్యదర్శులకు ఒక నిర్దిష్ట జాబ్ చార్జ్ అంటూ ఏదీ లేదని వాపోతున్నారు. 'గ్రామపంచాయతీలలో నిర్వర్తించాల్సిన విధులతోపాటు బయటి పనులు కూడా ప్రభుత్వం పురమాయిస్తుండడంతో పంచాయతీ కార్యదర్శి అంటే ఇలా ఉంటుందా అంటూ కొందరు.నూతనంగా వచ్చిన పంచాయతీ కార్యదర్శులు భయాందోళనలకు గురవుతున్నారు. ఒక పని అయిపోయిన తర్వాత మరొక పనిని, మరొక పని అయిపోయిన తర్వాత ఇంకో పని అంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకంలో పంచాయతీ కార్యదర్శులను బాధ్యులను చేస్తున్నారు. దీంతో పంచాయతీ కార్యదర్శులు చేసేదేమీ లేక ఆ పథకాలకు సంబంధించి అయిష్టంగానే విధులు నిర్వర్తిస్తున్నారు.

**రెండు మూడు నెలల నుంచి వేతనాలు లేవు**

గ్రామ పంచాయతీ సిబ్బంది రెండు నెలలుగా వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యకు పరిష్కారం చూపకపోవడాన్ని చూసి పంచాయతీ కార్యదర్శులు తలలు




పట్టుకుంటున్నారని, గ్రామాల్లో పారిశుద్ధ కార్యాలయాలను నిర్వహిస్తున్నట్లు తెలిసింది. అంతేకాక, కొంతమంది కార్యదర్శులు వ్యక్తిగతంగా ఫండ్ ఉపయోగించి సిబ్బందికి వేతనాలు ఇచ్చినట్లు సమాచారం.

# ఫీవర్ కేసులకు మెరుగైన వైద్య అందించాలి

### .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### మంథని, రామగిరి మండలాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ -24 అక్షరం న్యూస్‌బీ**



ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ఫీవర్ కేసులకు మెరుగైన వైద్యం అందించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.బుధవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మంథని, రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. లిమంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, జేబిఎస్ స్కూలు, జడ్పీహెచ్ఎస్ బాలికల స్కూలు, గురుకుల పాఠశాల, రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ , బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్లి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మంథని ఆసుపత్రి కు వచ్చే ఫీవర్ కేసులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధుల లక్షణాలు గల వారికి ల్యాబ్ లో నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఓపి సేవలను పెంచాలని, ఓపి సమయంలో వైద్యులు పూర్తి సమయం అందుబాటులో ఉండాలని అన్నారు.లిమంథని పట్టణ కేంద్రంలోని జెబిఎస్ పాఠశాలలోలి కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, కిచెన్ షెడ్ నిర్మాణ పనులు, లిబాలికల జడ్పీహెచ్ఎస్లి పాఠశాలలో కాంపౌండ్ వాల్, టైల్స్, అదనపు తరగతి గది నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు. లిగురుకుల పాఠశాలలోలి డార్మటరీ మరమతు పనులు చేపట్టాలని , లైటింగ్ వ్యవస్థ ఇంప్రూవ్ చేయాలని అన్నారు.లిరామగిరి మండలం రత్నాపూర్లి గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్ లో డి.ఎం.ఎఫ్.టి 9 లక్షల రూపాయలతో చేపట్టిన మరమ్మత్తు పనులు ప్రారంభించాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని అన్నారు. లిబేగంపేట జడ్పీహెచ్ఎస్లి పాఠశాలలో డయాస్ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, మంథని ఏఈ పిఆర్ అనుదీప్, రామగిరి ఏఈ పిఆర్ వరలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు గాయత్రి విద్యార్థిని ఎంపిక



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 24 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13 వ తేదీ రోజున జరిగిన సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థిని ఎ.సింధు 9వ తరగతి సత్తా చాటింది ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తుందని ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ సింధును అభినందించి క్రీడల పట్ల ఆసక్తి ,నైపుణ్యాలు ఉన్న విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి రజనీదేవి ప్రిన్సిపాల్ విజయ్ వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.అజయ్ కుమార్ బి.మంజుల సంతోషాన్ని వ్యక్తం చేశారు

# 28 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు

### పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### 10 ఏళ్ల బిఆర్ఎస్ ఇస్తామన్న ఇల్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదలను వంచించింది

### కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

### పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 24 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం అందుగులపల్లి మరియు దేవునిపల్లి గ్రామాల్లో బుధవారం రోజున 28 లక్షల రూపాయల నిధులతో పలు డ్రైనేజిలు, సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను స్థానిక నాయకులతో కలిసి అందజేసి వాటి నిర్మాణాలకు ముగ్గులు పోయడం జరిగింది పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి మండలంలోని అందుగులపల్లి రాజీవ్ రహదారి నుండి దేవునిపల్లి గ్రామాలను అనుసంధానం చేస్తూ రూ. 5 కోట్లు మంజూరు చేసి బి.టి రోడ్డు నిర్మించడం జరుగుతుందని అన్నారు రెండు లక్షల రూపాయల రుణమాఫీ తిరిగి రుణ సదుపాయం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్నట్టు చెప్పారు సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,అరె సంతోష్, సంధవేణి రాజేందర్, చింతపండు సంపత్ బొక్కలా సంతోష్, అర్కూటీ సంతోష్,దొడ్డటి రాజయ్య, గౌస్, సాగర్, లక్ష్మణ్ అశోక్, కార్యకర్తలు, అభిమానులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు మహిళలు, పలు గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు

# మావోయిస్టులకు ఎదురుదెబ్బ

**భద్రాద్రి కొత్తగూడెం/ చర్ల సెప్టెంబర్ 24/ అక్షరం న్యూస్/ ఝఛత్తీస్**




ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పోలీసుల ఎదుట 71 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఈ ఘటనతో ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో మావోయిస్టులకు మరోసారి భారీ ఎదురు దెబ్బ తగిలినట్లు అయింది. వీరంతా ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం ప్రవేశపెట్టిన లోన్ వారంటూ పథకానికి ఆకర్షితులై లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టులలో 21 మంది మహిళలు 50 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో 30 మంది మావోయిస్టులపై 64 లక్షల రివార్డు ఉంది. వీరంతా గతంలో పలు విధ్వంసకర సంఘటనలో పాల్గొన్నట్లు దంతెవాడ జిల్లా ఎస్పీ వెల్లడించారు.

# దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 24 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని కౌండిన్య నగర్ దేవి నవరాత్రి ఉత్సవాలు లో అన్నపూర్ణ దేవి అవతారంలో భాగంగా పూజలు చేసిన భక్తులు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొలిపాక సత్తయ్య, మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి, జేఎన్టీయూ ఫిజికల్ డైరెక్టర్ లు కృష్ణా రెడ్డి, సునీల్ కుమార్ గౌడ్, సైండ్ల సత్యనారాయణ, రెండ్ల కుమారస్వామి,వేరవేని శ్రీనివాస్,మల్యాల మోహన్ గౌడ్, వొడితల రవీందర్, జవాజి శ్రీనివాస్, మల్యాల అరుణ్, బండిపల్లి సాయి కుమార్, ఆరెల్లి ప్రవీణ్, మల్యాల అరవింద్,బండిపల్లి శశి కాంత్,మల్యాల మణికంఠ, బొంగోని సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు..

# మాదకద్రవ్యాల వినియోగ నష్టాలపై ప్రచార వాహనం ప్రారంభం






**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయా శ్రీహర్ష ఆదేశాల మేరకు మరియు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగ నష్టాలపై ఒక ప్రచార వాహనాన్ని గోదావరిఖనిలో ఏర్పాటు చేశారు. ఇందుకుగాను మొదటి రోజు లో భాగంగా బుధవారం రామగుండం నియోజకవర్గం లో గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో ప్రచార వాహనాన్ని ప్రారంభించారు. ఇందులో ముఖ్యఅతిథిగా గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడడం జరిగినది. తదుపరి గాంధీ చౌక్ నుండి ఓల్డ్ అశోక్ థియేటర్ వరకి ర్యాలీని కూడా నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ , సిబ్బంది, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల, ఎల్సిపిఓ రజిత, డిహెచ్ఈడబ్ల్యూ అరుణ, ఐసిపిఎస్ శ్రీనివాస్ స్వర్ణలత , సతీష్, డి అడిక్షన్ సెంటర్ ఇంచార్జ్ కిరణ్, ఫోక్ సింగర్ అశోక్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బాలుర జూనియర్ కళాశాలలో మానవహారం






**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
స్వచ్ఛతా ప్రమాణాల పట్ల విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి అన్నారు. గోదావరిఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో బుధవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మానవ హారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే అనారోగ్యాలు దరిచేరవని అన్నారు. చెత్తను రీ సైకిలింగ్ చేయడానికి అనుకూలంగా తడిచెత్త , పొడి చెత్త గా వేరు చేసే పద్దతులను విద్యార్థులకు వివరించి వారితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్ , సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సానిటరీ జవాన్ అశోక్ , ఎకో వారియర్స్ ప్రతినిధులు శివ కృష్ణ , కరుణాకర్, మహేందర్ , కళాశాల అధ్యాపకులు , మెప్మా ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు. కాగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా " ఏక్ దిన్ - ఏక్ ఘంట - ఏక్ సాత్ " నినాదంతో గురువారం ఉదయం గోదావరి పుష్కర ఘాట్ వద్ద శ్రమదానం నిర్వహించనున్నారు.

## సింగరేణిలో లాభాలకు కారణమైన కాంట్రాక్ట్

# కార్మికులకు లాభాల్లో అన్యాయం

### లిరేపు గోదావరిఖనిలో జరిగే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద ధర్నాకు కార్మికులంతా పాల్గొనండిలి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
లిగోదావరిఖని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు వేల్పుల కుమారస్వామి, ( సిఐటియు), తోకల రమేష్ ( టి యు సి ఐ), కె విశ్వనాథ్ ( ఐఎఫ్టియు), మద్దెల శ్రీనివాస్ ( టి సి కే ఎస్)పాల్గొని మాట్లాడుతూలి సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల రెక్కల కష్టంతో వచ్చిన లాభాలను, 500 పెంచి అవమానించారన్నారు. కోల్ బెల్టు, ఎమ్మెల్యేలు నెలరోజుల్లో వేతనాలు పెంచుతా మని హామీ ఇచ్చారు. 22 నెలలు గడిచిన వేతనాలు పెంచలేదు. ఇప్పుడు లాభాల వాటాలో శ్రమజీవులకి తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. 12వ తారీకు నాడు జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో ప్రజాభవన్ కార్యక్రమానికి వచ్చిన ప్రతినిధులతో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడి హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. ఓడెక్కినంక ఓడ మల్లయ్య ఓడ దాటినంక ఇంకేదో మల్లయ్య అన్న విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ లాభాల వాటలో ఉందని వారు దుయ్యబట్టారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు మరొక్కసారి ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని మోసపోతే గిట్లనే ఉంటది అన్నారు ఇప్పటికైనా కాంటాక్ట్




కార్మికులు పోరాటం తప్ప మరొక్క మార్గం లేదని ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రేపు గోదావరిఖని రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ క్యాంప్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు కాంట్రాక్టు కార్మికులు హాజరై తమ నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు.

# ఎన్టిపిసి రామగుండంలో గుర్తింపు యూనియన్ ఎన్నికల సన్నాహాలు - మాక్ డ్రిల్ నిర్వహణ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి రామగుండం యాజమాన్యం ఆధ్వర్యంలో ఈనెల 25న జరగనున్న యూనియన్ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే పోలింగ్ మధ్యాహ్నం 3.30 గంటలకు ముగియనుంది. ఎన్నికల సందర్భంగా సాఫీగా పోలింగ్ జరిగేలా పోటీ చేస్తున్న సంఘాలు మాక్ డ్రిల్ నిర్వహించాయి. . మొత్తం మూడు ప్రధాన సంఘాలు బరిలోకి దిగగా, కార్మికుల మద్దతు సాధించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి.



## కంచనపల్లి వినోభానగర్‌లో

# ఘనంగా పోషణ పక్షోత్సవాలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 24:**
పోషణ పక్షోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని కంచనపల్లి వినోభానగర్ అంగన్ వాడికేంద్రంలో బుధవారం ఘనంగా పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు బతుకవ మమ్మలతో వినూత్న ఆటలను ప్రదర్శించారు. చిన్నారులు. బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలకు పోషకాహారం అందినప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని అంగన్వాడీ సూపర్ వైజార్, నసీమున్నీసా, అంగన్వాడీ టీచర్ మమత తెలిపారు. అనంతరం చిన్నారులు. తల్లిదండ్రులచే పకోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.

# దేవి నవరాత్రి ఉత్సవాలలో అన్నదానం



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 24 అక్షరం న్యూస్:**
మండల కేంద్రంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు వేద మంత్రోచ్చారణల నడుమ ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదాన వితరణ కార్యక్రమం అన్నపూర్ణ దేవికి సమర్పణ ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు దాదాపు 1000 మందికి పైగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతిరోజు అమ్మవారు పూజతోపాటు నిత్య హెూమాలు ఉంటాయని అలాగే అన్నదానానికి సహకారం అందించిన భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## నవంబర్ 19 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ఆర్థిక సహాయం కొరకు

# దరఖాస్తు చేసుకోవాలి

### ..... జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి మండల రవీందర్

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ -24 అక్షరం న్యూస్**

నవంబర్ 19, 2025 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువుల కై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి మండల రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన/చివరి సంవత్సరం చదువుతున్న) వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని,అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, జర్మనీ జపాన్, సింగపూర్, సౌత్ కొరియా, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అభ్యర్థి పీజీ చదివేందుకు గ్రాడ్యుయేషన్ లో 60% కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని , టోఫెల్ జి.ఆర్.ఈ. జి మ్యాట్ లలో అర్హత కలిగి ఉండడంతో పాటు పాస్ పోర్ట్ కలిగి ఉండి విదేశీ విద్యాలయంలో ప్రవేశం పొంది ఉండాలని తెలిపారు . ఆసక్తి గల పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు https://telanganaepasscbbgov.in ద్వారా నవంబర్ 19 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఉప సంచాలకులు ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి మండల రవీందర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# అకాల మరణం చెందిన వృద్ధుడు

### - సదశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం - అభినందించిన ఎంపీ వంశీ





**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని కళ్యాణ్ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కామ విజయ్ కుమార్ తండ్రి కామ రాజలింగం(75) బుధవారం అకాల మరణం చెందడంతో, విషాదంలో కూడా కుటుంబ సభ్యులు మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి అంగీకారం తెలిపారు. సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి వాసు ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతిని కార్నియాలను సేకరించి హైదరాబాద్ కు తరలించారు. కుటుంబానికి అభినందన పత్రంను అందజేశారు. కాగా, విజయ్ కుమార్ తండ్రి మరణించిన విషయం తెలిసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ స్పందించి, నేరుగా శ్మశాన వాటికకు వచ్చారు. అక్కడే నివాళర్పించారు. విజయ్ కుమార్ కుటుంబ సభ్యులను ఎంపీ ఓదార్చారు. తండ్రి మరణించిన దుఃఖంలో కూడా సమాజ హితం కోసం ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను ఎంపీ అభినందించారు. రాజలింగం కార్నియాలను దానం చేసిన భార్య



సావిత్రి, కొడుకులు, కోడళ్ళు వేణుగోపాల్ - వసంత, అశోక్ - భాగ్యలక్ష్మి, కుమారులు విజయ్ కుమార్, రమేష్, కూతురు, అల్లుడు మాలతి - తిరుపతిని లయన్స్ క్లబ్ జోన్ ఛైర్మెన్ పి.మల్లికార్జున్, హెడ్ కానిస్టేబుల్ కాటారం రమేష్, సీనియర్ జర్నలిస్టులు డి.మాధవరావు, డి.చంద్రశేఖర్, మిక్కిలినేని శ్రీనివాస్ తోపాటు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా గౌరవ అధ్యక్షుడు లగిశెట్టి చంద్రమౌళి అభినందించారు. ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

# అంగన్వాడి కేంద్రంలో బతుకమ్మ పండుగ వేడుకలు



**మహబూబాబాద్ /కేసముద్రం/సెప్టెంబర్ 24/అక్షరం న్యూస్ :-**

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ నిర్వహిస్తున్న పోషణ్ మాసంలో భాగంగా బుధవారం కేసముద్రం స్టేషన్ లోని అంగన్ వాడీ కేంద్రంలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్ వాడీ టీచర్లు,ఆయాలు తంగేడు, గునుగు, చేమంతి తో పాటు తీరొక్క పూలను సేకరించి బతుకమ్మలను అందంగా పేర్చి అంగన్ వాడీ కేంద్రం ఆవరణలో పెట్టి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ పాటలు పాడి కోలాటం వేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అంగన్ వాడీ సూపర్వైజర్ ఆర్.విజయ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అన్నారు.పోషన్ మాసం సందర్భంగా అంగన్ వాడీ కేంద్రాలలో ప్రతిరోజు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా బుధవారం కేసముద్రం స్టేషన్ అంగన్ వాడీ కేంద్రంలో బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహించినట్లు సూపర్ వైజర్ ఆర్.విజయ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు రాజమణి, లలిత, పుష్పలీల,జ్యోతి, స్వర్ణలత,లలిత తో పాటు సీఏ దొడ్డ అనసూర్య, ఆయాలు అరుణ,రేణుఖ తో పాటు పలువురు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.


# చిన్నారులకు హిమోగ్లోబిన్ పరీక్షలు.



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 24/అక్షరం న్యూస్ :-**

ఆర్ బి ఎస్ కె మహబూబాబాద్ టీం బి ఆధ్వర్యంలో బుధవారం కేసముద్రం స్టేషన్ లోని అంగన్ వాడీ చిన్నారుల కు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కె. శివరాం మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ,తేదీ వరకు స్వస్త్ నారీ స శక్త్ పరివార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలలోని విద్యార్థులకు,అంగన్ వాడీ కేంద్రాలలోని చిన్నారులకు హిమోగ్లోబిన్ పరీక్షలు,గర్భిణీ స్త్రీలు,బాలింతలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించా మని, చికిత్స నిమిత్తం కొంతమందిని కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని సూచించినట్లు డాక్టర్ కె.శివరాం తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.సుభాషిణి, ఫార్మసిస్ట్ ఎం. సునీల్, ఏఎన్ఎం కె. సుమలత, అంగన్ వాడీ టీచర్ రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎంపీ



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 24/అక్షరం న్యూస్ :**

-మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎంపీ క్యాంప్ కార్యాలయం నందు కేసముద్రం మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్.ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంట సంజీవరెడ్డి,పిసిసి సభ్యులు దస్రు నాయక్, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్ యాదవ్, దన్నసరి గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండా సురేష్,మెండు శేఖర్ రెడ్డి,హరి కృష్ణ,గణేష్,తదితరులు ఉన్నారు.

# మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి మిత్రుల ఆర్థిక సాయం



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 24:**

మండల కేంద్రానికి చెందిన కడారి అంజనేయులు (52) తొమ్మిది రోజుల క్రితం ఆనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి పదవ తరగతి బ్యాచ్ కు చెందిన సహచర మిత్రులు అంజనేయులు కుటుంబ సభ్యులకుబుధవారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి వై.కుమార్ గౌడ్, ద్యావర బిక్షపతి. సతీష్, తూడి కుమార్, మినుముల యాదవ రెడ్డి, కల్పగూరి ప్రభాకర్, గోనే సుధాకర్, నర్సింగ రావు, కర్మికొండ శ్రీనివాస్, లక్ష్మీనారయణ, అరూరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 26, 27న ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ -24 అక్షరం న్యూస్!**

సెప్టెంబర్ 26, 27 తేదీలలో గ్రామపంచాయతీ ఎన్నికలకు నియమించిన ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 26 న ఉదయం 10 గంటలకు ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఎలిగేడు జూలపల్లి ధర్మారం మండలాలు, సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు శ్రీరాంపూర్ , పెద్దపల్లి మండలాలు, కాకతీయ కళ్యాణ మండపం ఎన్టిపిసి నందు పాలకుర్తి అంతర్గాం,రామగుండం మండలాలకు చెందిన ఎన్నికల అధికారులకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు .సెప్టెంబర్ 27న ఉదయం 10 గంటలకు సుల్తానాబాద్ లోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ నందు ఓదెల సుల్తానాబాద్ మండలాలకు, జేఎన్టీయూ మంథని నందు కమాన్పూర్ రామగిరి ముత్తారం మంథని మండలాల కు చెందిన ఎన్నికల అధికారులకు. శిక్షణ అందించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. ప్రొసైడింగ్ అధికారుల ఆర్డర్స్ను సంబంధిత ఎంపీడీవోలకు పంపించడం జరిగింది ఎంపీడీవోలు వారికి ఆర్డర్ కాపీలు సర్వ్ చేసి ట్రైనింగ్ కు హాజరయ్యేటట్లు చూడవలసినదిగా తెలుపనైనది



# మదర్ తెరిసా ఇంజనీరింగ్ కాలేజ్‌లో బతుకమ్మ సంబరాలు

**పెద్దపల్లి, రూరల్ సెప్టెంబర్ 24 అక్షరం న్యూస్**



మదర్ తెరిసా ఇంజనీరింగ్ కాలేజ్‌లో బతుకమ్మ పండుగను విద్యార్థులు, అధ్యాపకులు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా విద్యార్థినులు పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. పూల సువాసనల మధ్య పాటలు పాడుతూ వలయంగా ఆడిన బతుకమ్మ ఆటలతో కళాశాల ప్రాంగణం సందడిగా మారింది. కళాశాల ఆవరణం ఉత్సాహభరిత వాతావరణంతో కళకళలాడింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గ, అకౌంట్స్ ఆఫీసర్ పవన్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని, పూలతో ప్రకృతిని ఆరాధించే అద్భుత సంప్రదాయం అని పేర్కొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పండుగ వైభవాన్ని మరింత పెంచారు.ఈ వేడుకలకు విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు సమష్టిగా పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతంగా నిర్వహించారు.

## వేరే వాళ్ల కారులో వెళ్లిపోవచ్చు! కొత్త కాన్సెప్ట్ మీరూ ట్రై చేయండి!



సిటీలో తిరగాలన్నా, వేరే ఊరికి వెళ్లాలన్నా బస్సు లేదా ఇతర ఆప్షన్లు మాత్రమే తెలుసు చాలామందికి. అయితే కార్ పూలింగ్ అనే ఓ కొత్త కాన్సెప్ట్ ఇటీవల పాపులర్ అవుతోంది. సొంత కారులో వెళ్లేవాళ్లు తమ రైడ్‌ను ఇతరులతో షేర్ చేసుకునే ఆప్షన్ ఇది. ఇదెలా ఉంటుందంటే.. ఎక్కడికైనా వెళ్లేటప్పుడు బస్, ట్రైన్ ఆప్షన్లతో పాటు కార్ పూలింగ్ అనే మరో ఆప్షన్ కూడా ఉందని చాలామందికి తెలియదు. సొంత కార్లు ఉన్నవాళ్లు చాలాసార్లు కారులో సింగిల్‌గా ప్రయాణించాల్సి వస్తుంది. ఇలాంటప్పుడు అదే రూట్‌లో వెళ్లే వాళ్లతో జర్నీ షేర్ చేసుకోవడం ద్వారా కారులో బోర్ కొట్టకుండా ఉంటుంది, పెట్రోల్ ఖర్చు కలిసొస్తుంది, ఈ కాన్సెప్ట్‌తో మొదలైందే కార్ పూలింగ్.

రోజూ కారులో ఆఫీస్‌కి వెళ్లేవాళ్లు, పనుల మీద వేరే ఊరికి వెళ్తున్నవాళ్లు కార్ పూలింగ్ ఆప్షన్ ద్వారా ఇతరులను కారులో ఎక్కించుకోవచ్చు. ఈ మధ్య కాలంలో వీటిని ఎక్కువమంది వాడుతున్నారు. యాప్స్ ఇవే..క్విక్ రైడ్, పూల్ ఇట్, టోటోపూల్, రైడ్‌మేట్స్, యస్ రైడ్, బ్లాబ్లా కార్, జీఫీ లాంటి యాప్‌లు.. కార్ పూలింగ్ సేవలను అందిస్తున్నాయి. కారులో అదే రూట్లో ప్రయాణించే వారికోసం వెతుక్కోవాల్సిన అసరం లేకుండా ఈ యాప్స్ లేదా వెబ్‌సైట్స్ సాయపడతాయి. మీరు కారులో రోజూ తిరుగుతూఉన్నట్టయితే.. ఆ యాప్స్ లేదా వెబ్‌సైట్స్‌లో లాగిన్ అయ్యి, ప్రయాణించే రూటు, కారు నెంబర్ రిజిస్టర్ చేసుకుంటే.. సేమ్ రూట్లో ప్రయాణించే వ్యక్తులతో కనెక్ట్ అవ్వొచ్చు. కార్ పూలింగ్‌తో ఎన్నో లాభాలున్నాయి. కారు ఓనర్లకు పెట్రోల్ ఖర్చులు తగ్గడం ఒక లాభమైతే.. జర్నీలు చేసేవాళ్లకు కంఫర్టబుల్ గా ఊరికెళ్లేందుకు ఒక అవకాశం దొరికినట్టవుతుంది. అప్పటి వరకు ఒకే ఏరియాలో ఒకే కాలనీలో ఉంటున్నా లేదా ఒకే కంపెనీలో పనిచేస్తున్నా ఏ మాత్రం పరిచయం లేకుండా ఎవరికి వారే రాకపోకలు సాగించేవాళ్లంతా కార్‌పూలింగ్ వల్ల ఫ్రెండ్స్ అవ్వొచ్చు. కొత్త స్నేహాలు, కొత్త పరిచయాల కోసమే చాలామంది కార్ పూలింగ్‌ను ఇష్టపడుతుంటారు. మామూలుగా క్యాబ్, ఆటో ద్వారా ప్రయాణించడం కన్నా ఇది ఎన్నోరెట్లు సేఫ్‌గా ఫీలవుతున్నారు. విమెన్ ఎంప్లాయిస్‌కు కూడా కార్ పూలింగ్ నమ్మకంగా తోస్తుంది. మామూలు క్యాబ్‌తో పోలిస్తే కార్ పూలింగ్ ఛార్జీ తక్కువగానే ఉంటుంది. కారు ఓనర్ డిసైడ్ చేసిన రేటుతో పాటు యాప్‌కు కొంత షేర్ ఉంటుంది. ప్రయాణాలు చేయాలనుకునేవాళ్లు ఇకపై బస్సు, ట్రైన్స్ తో పాటు పూలింగ్ ఆప్షన్స్ ను కూడా ట్రై చేయొచ్చు. కొన్ని సార్లు బస్సు కంటే తక్కువ పూలింగ్ చార్జీతోనే ఊరికి వెళ్లిపోవచ్చు.

## ప్రపంచంలోనే ఫస్ట్ రాడార్ బైక్.. ఫీచర్లు తెలిస్తే మతి పోవాల్సిందే!




ఎలక్ట్రిక్ వెహికల్ అంటే స్మూత్ గా సిటీ రైడ్స్ కు బాగుంటుంది అనుకుంటారు చాలామంది. అయితే దానికి భిన్నంగా కొండలు, గుట్టల్లో దూసుకువెళ్లే అడ్వెంచర్ ఎలక్ట్రిక్ బైక్ వచ్చేసింది. అదే అల్ట్రావయొలెట్ ఎక్స్ 47 క్రాస్ ఓవర్. ఇది మామూలు ఎలక్ట్రిక్ బైక్ కాదు. దీంతో బైక్ ఇండస్ట్రీలోనే చాలా మార్పులు వచ్చే అవకాశం ఉంది. మరి ఈ బైక్ గురించి పూర్తి వివరాలు తెలుసుకుందామా? అల్ట్రావయొలెట్ అనే ఎలక్ట్రిక్ బైక్ కంపెనీ ఎక్స్ 47 క్రాస్ ఓవర్ అనే ఎలక్ట్రిక్ అడ్వెంచర్ బైక్ ను లాంఛ్ చేసింది. ఇది ప్రస్తుతం తెగ ట్రెండ్ అవుతుంది. ఇది సిటీ రోడ్లలోనే కాదు, కష్టమైన ప్రదేశాల్లోనూ దుమ్ము రేపుతుంది. అంతేకాదు ఇందులో రాడార్ టెక్నాలజీ, డ్యాష్ క్యామ్ సెటప్.. ఇలా బోలెడు ఇంట్రెస్టింగ్ ఫీచర్స్ ఉన్నాయి. ఎక్స్ 47 బైక్.. ప్రపంచంలోనే మొదటి రాడార్ బైక్. ఇందులో హైపర్‌సెన్స్ అనే రాడార్ సిస్టమ్ ను అమర్చారు. ఇది 77 రాడార్ సిగ్నలింగ్ తో పనిచేస్తుంది. అంటే సుమారు 200 మీటర్ల దూరం వరకు సరౌండింగ్స్ ను మానిటర్ చేయగలదు. రైడర్‌కు కనిపించని బ్లైండ్ స్పాట్‌లను స్కాన్ చేస్తుంది. పక్క లేన్‌లలో ఉన్న వాహనాలను గుర్తించి అలర్ట్ చేస్తుంది. లేన్ మారుతున్నప్పుడు ప్రమాదాలు జరగకుండా హెచ్చరిస్తుంది. ఇతర వాహనాలు వెనుక నుంచి ఓవర్‌టేక్ చేస్తున్నప్పుడు రైడర్‌కు అలర్ట్ ఇస్తుంది. అలాగే వెనుక నుంచి వచ్చే వాహనం ఢీకొనే ప్రమాదం ఉంటే వెంటనే అలర్ట్ చేస్తుంది. ఈ బైక్10.3 బ్యాటరీ కెపాసిటీతో వస్తుంది. ఒకసారి ఛార్జ్ చేస్తే 323 కిలోమీటర్లు వెళ్తుంది. ఈ బైక్ 40 పీఎస్ హార్స్ పవర్, 610 ఎన్ఎం టార్క్ జనరేట్ చేస్తుంది. కేవలం 2.7 సెకన్లలో 0 నుంచి 60 కి.మీ వేగాన్ని అందుకుంటుంది. టాప్ స్పీడ్ గంటకు 145 కిలోమీటర్లు. బ్రేకింగ్ విషయానికొస్తే.. డ్యుయల్-ఛానల్ ఏబీఎస్ సిస్టమ్ ఉంది. ఈ బైక్ ప్రపంచంలోనే అత్యంత పవర్‌ఫుల్ ఎయిర్ కూల్డ్ ఆన్‌బోర్డ్ ఛార్జర్‌తో వస్తుంది. ఇది ఫాస్ట్ ఛార్జింగ్, కార్ ఛార్జింగ్ .. రెండింటికీ సపోర్ట్ చేస్తుంది. బైక్‌కు ముందు, వెనుక భాగంలో కెమెరాలు ఉంటాయి. వీటి ద్వారా రైడింగ్ వీడియోలు రికార్డ్ అవుతాయి. బైక్ లోనే 32జీబీ ఇన్‌బిల్ట్ స్టోరేజ్ ఉంటుంది. బైక్ లో గ్లైడ్, కంబాట్, బాలిస్టిక్ అనే మూడు రైడింగ్ మోడ్స్ ఉన్నాయి. ఈ బైక్ ధర రూ.2,49,000 నుంచి మొదలవుతుంది. అయితే ఈ ధర మొదటి వెయ్యిమంది కస్టమర్లకు మాత్రమే వర్తిస్తుంది. ఆ తర్వాత ధర రూ.2,74,000 ఉండొచ్చు. బుకింగ్స్ ఆల్రెడీ మొదలయ్యాయి. బైక్ డెలివరీలు అక్టోబర్ నుంచి మొదలవుతాయి.

# బిజినెస్

## బంగారం ధరలు ఇంకా పెరుగుతాయా? రూ.2 లక్షల మార్క్ నిజమేనా?



ప్రస్తుతం బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. 2025 సెప్టెంబర్ లో ఆల్ టైం హయ్యెస్ట్ గా రికార్డు సృష్టించాయి. బంగారంతోపాటు వెండి ధరలు కూడా పెరుగుతూనే ఉన్నాయి. అయితే ఈ ట్రెండ్ ఇలాగే కంటిన్యూ అవుతుందా? ఫ్యూచర్ లో ధరలు ఇంకా పెరగబోతున్నాయా? ఎక్స్ పర్ట్స్ ఏమంటున్నారు? ఒక్క 2025 ఏడాదిల లోనే బంగారం ధర 50 శాతం, వెండి ధర 55 శాతం చొప్పున పెరిగింది. ఎప్పుడూ లేని విధంగా ఆల్ టైం హయ్యెస్ట్ ప్రైస్ కు చేరుకుంది. ప్రస్తుతం పది గ్రాముల బంగారం ధర రూ. 1,17,570 గా ఉంది. అయితే రాబోయే రెండేళ్లలో ఈ రేట్లు రూ.2 లక్షల మార్క్ ను దాటతాయని వార్తలొస్తున్నాయి. మరి ఇందులో నిజమెంత? ఇప్పుడు తెలుసుకుందాం. రూ. 2 లక్షలు?డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ బలహీనపడడంతో బంగారంలో పెట్టుబడుల డిమాండ్ పెరిగినట్టు తద్వారా మనదేశంలో గోల్డ్ రేట్లు పెరిగినట్టు ట్రేడర్లు చెప్తున్నారు. అయితే ప్రస్తుతం అంతర్జాతీయంగా ముఖ్యంగా అమెరికా, ఇంగ్లండ్ వంటి దేశాల్లో ఆర్థిక వ్యవస్థలో వస్తున్న మార్పుల కారణంగా బంగారంపై పెట్టుబడులు ఇంకా ఎక్కువ అవుతాయని.. ఫలితంగా గోల్డ్ రేట్లు పెరగడమే గానీ తగ్గడం ఉండదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గడిచిన ఐదేళ్లలో (2020 %-% 2025) బంగారం ధర రెట్టింపు అయింది. పైగా ఈ మధ్యలో గోల్డ్ డిమాండ్ తగ్గే సూచనలు కనిపించట్లేదు. కాబట్టి రాబోయే మూడు నాలుగేళ్లలో బంగారం ధర రూ. 2 లక్షలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు.దాదాపు ఖాయమే..గోల్డ్ రేట్లు వచ్చే ఏడాదిలో 15 నుంచి20 శాతం మేర పెరగొచ్చని చాలామంది ట్రేడ్ ఎక్స్ పర్ట్స్ అంచనా వేస్తున్నారు. రాబోయే ఏళ్లలో వరల్డ్ ఎకానమీలో కూడా పెద్దగా మార్పులు ఉండే అవకాశం లేదని, ఈ ట్రెండ్ ఇలాగే కొనసాగితే తప్పకుండా రూ. 2 లక్షల మార్క్ ను అందుకుంటుందని అంటున్నారు. దీన్ని బట్టి చూస్తే ఎక్స్ పర్ట్స్ వేస్తున్న అంచనాలు అన్నీ నిజం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయ. గోల్డ్ కొనాలనుకునేవాళ్లు లేదా గోల్డ్ లో ఇన్వెస్ట్ చేయాలనుకునేవాళ్లు ధర తగ్గుతుందేమో అని వెయిట్ చేయకుండా ఇంకా పెరుగుతుందని గుర్తించి.. తగిన నిర్ణయాలు తీసుకోవడం మంచిది.

# ఆరోగ్యం- మహాభాగ్యం



## ఆరోగ్యానికి అమృతమా? విషమా?

పాలు ఆరోగ్యానికి ఎంతో మంచివి. డైలీ పాలు తాగాలని వైద్యులు చెబుతుంటారు. బలమైన ఎముకలకు, దంతాలకు కాల్షియం, పాస్పరస్ ప్రొటీన్, విటమిన్ డి వంటి పోషకాలను పాలు అందిస్తాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు, బరువు నిర్వహణకు, చర్మ ఆరోగ్యానికి కూడా తోడ్పడతాయి. అయితే రోజూ పాలు తాగడం వల్ల శరీరంలో ఏం జరుగుతుందనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.. ఉదయం లేవగానే కాఫీ లేదా టీ కావాల్సిందే. లేకపోతే కొందరికీ ఏం తోచదు. కాఫీ తాగితే ఫుల్ రీఫ్రెష్ ఉంటుందని చాలా మంది అంటుంటారు. టీ లేదా కాఫీకి ఉపయోగించే పాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అందరికీ తెలిసిన విషయమే. పన్నీర్, జున్ను, వెన్న, షేక్స్, ఐస్ క్రీం వంటి వివిధ రూపాల్లో మనం పాలను నిత్యం ఆహారంలో భాగంగా తీసుకుంటాం. పాలలో అనేక పోషకాలు ఉన్నప్పటికీ, రోజూ పాలు తాగడం వల్ల మన శరీరానికి ఏమి జరుగుతుందో తెలుసుకోవడం ముఖ్యం. పాలు ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. పాలలో పుష్కలంగా ఉండే కాల్షియం, విటమిన్ డి ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ప్రతిరోజూ పాలు తాగడం వల్ల ఎముకలు, కీళ్ళు బలంగా మారతాయి. వాటి మన్నిక పెరుగుతుంది. బరువు తగ్గాలనుకునేవారు తమ ఆహారంలో పాలను చేర్చుకోవచ్చు. పాలలో స్టార్చ్, ప్రోటీన్, కొవ్వు సరైన నిష్పత్తిలో ఉంటాయి. ఇది చాలాసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. పాలలో ఉండే స్టార్చ్ శక్తిని అందిస్తే.. ప్రోటీన్ కడుపు నిండినట్లు అనిపిస్తుంది. పాలలో ఉండే బ్రాంచ్‌డ్ చైన్ అమైనో ఆమ్లాలు కండరాలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. కేసైన్, పాలవిరుగుడు ప్రోటీన్‌లు కూడా కండరాల నిర్మాణానికి దోహదం చేస్తాయి.డయాబెటిస్, గుండె ఆరోగ్యానికి..నిత్యం పాలు తాగడం వల్ల టైప్ 2 డయాబెటిస్ ప్రమాదం తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. తీపి పానీయాలకు బదులుగా పాలు తాగడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు. పాలలో ఉండే పొటాషియం గుండె ఆరోగ్యానికి మంచిది. పాలు, పాల ఉత్పత్తులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్ట్రోక్, గుండె జబ్బులు, అధిక రక్తపోటు వంటి సమస్యల ప్రమాదం తగ్గుతుంది.పాలు తాగడం వల్ల కోలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఎందుకంటే పాలలో ఉన్న కాల్షియం కీమోప్రొటెక్టివ్ లక్షణాలను కలిగి ఉంటుంది. అయితే మరో అధ్యయనం ప్రకారం.. అధిక మొత్తంలో పాలు తీసుకోవడం వల్ల ప్రోస్టేట్ క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుంది. ఎందుకంటే ఇందులో ఎక్కువ కాల్షియం ఉంటుంది. రోజూ పాలు తాగడం వల్ల క్యాన్సర్ వస్తుందని దీని అర్థం కాదు. పాలు, వ్యాధి మధ్య సంబంధంపై మరింత పరిశోధన జరగాల్సి ఉంది.

## బచ్చలికూర ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదులుకోరు!



బచ్చలి కూరలో రెండు రకాలు ఉన్నాయి. తీగబచ్చలి, కాడబచ్చలి. ఎక్కువగా కాడబచ్చలి మనకి దొరుకుతుంది. తీగబచ్చలిని ఇంటి పెరట్లోకూడా పెంచుకోవచ్చు. ఈ కూరలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ ఆకుకూర తినడం వల్ల శరీరానికి ఎలాంటి లాభాలు కలుగుతాయి..? దీనివల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం...ఆకుకూరల్లో బచ్చలి కూరకి ప్రత్యేకమమైన స్థానం ఉంది. దీనిలో పోషకాలతో పాటు అనేకరకాల ఆరోగ్య ప్రయోజనాలు నిండివున్నాయి. ఈ బచ్చలి కూరలో రెండు రకాలు ఉన్నాయి. తీగబచ్చలి, కాడబచ్చలి. ఎక్కువగా కాడబచ్చలి మనకి దొరుకుతుంది. తీగబచ్చలిని ఇంటి పెరట్లోకూడా పెంచుకోవచ్చు. ఈ కూరలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ ఆకుకూర తినడం వల్ల శరీరానికి ఎలాంటి లాభాలు కలుగుతాయి..? దీనివల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాంఇందులో సెలీనియం, నియాసిన్ , ఒమేగా 3ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉండటం వల్ల మెదడు, నరాల ఆరోగ్యానికి మంచిది. బచ్చలి ఆహారంలో చేర్చుకోవటంవల్ల చర్మానికి కొత్త మెరుపును ఇస్తుంది. బచ్చలి ఆకు రసానికి చెంచాడు తేనె కలిపి ప్రతిరోజూ తీసుకుంటే రక్తహీనత సమస్య తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునేవారు బచ్చలి కూరను రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవాలి. బచ్చలి ఆకులను కందిపప్పుతో తింటే గర్భిణీలు ఎదుర్కొనే మలబద్ధకం సమస్య తగ్గుతుంది. బచ్చలికూర శరీరంలోని వేడిని తగ్గిస్తుంది.. కొన్ని ఆకులు నూరి కణతకు పెడితే.. తలలోని వేడి కూడా తగ్గుతుంది.బచ్చలి కూరలో పొటాషియం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడానికి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి. బచ్చలి కూరలో విటమిన్ ఎ, లుటీన్ పుష్కలంగా ఉంటాయి, ఇవి కంటి ఆరోగ్యానికి ముఖ్యమైనవి. బచ్చలి కూరలో విటమిన్ ఎ, సి పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి. బచ్చలి కూరలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. మూత్రవిసర్జనలో సమస్యలు ఉన్నవారు రోజూ బచ్చలికూర కషాయాన్ని తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. మూత్ర పిండాల్లో రాళ్లు ఏర్పడకుండా కాపాడుతుంది. బచ్చలి ఆకుల రసాన్ని కాలిన పుండ్ల మీద పెడితే పుండ్లు తగ్గుతాయి. పచ్చకామెర్లు వచ్చి తగ్గాక బచ్చలి కూర తింటే త్వరగా కోలుకుంటారు. దీంతో తరచుగా వచ్చే దగ్గు, పైత్యం, అతిదాహం సమస్యలు తీరతాయి. కీళ్లనొప్పుల సమస్యలు, పైల్స్ సమస్యలు, శరీరంలో కొవ్వు తగ్గడానికి బచ్చలికూర మంచి ఆహారం. అదే విధంగా బచ్చలి ఆకులను రోజుకు రెండు పూటలా నమిలి మింగుతూ ఉంటే నాలుక మీద ఏర్పడే పొక్కులు తగ్గిపోతాయి.

## జామ వర్సెస్ నారింజ..! దేనిలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుందో తెలుసా..?



విటమిన్ సి శరీరానికి, చర్మానికి కూడా చాలా అవసరం. ఇది మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది అనేక వ్యాధుల నుండి దూరంగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. దీనిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. ఇది మాత్రమే కాదు, విటమిన్ సి మీ రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. విటమిన్ సి లోపం వల్ల ఎముకలు, కీళ్లలో నొప్పి, అలసట, నిరాశ వంటి సమస్యలు వస్తాయి. ఈ లోపాన్ని తీర్చడానికి, చాలా మంది నారింజ లేదా నిమ్మకాయలను తీసుకుంటారు. కానీ గులాబీ జామలో అత్యధిక మొత్తంలో విటమిన్ సి ఉంటుందని మీకు తెలుసా.? నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం, పురుషులకు రోజుకు 90 %ఎస్త్ర% విటమిన్ సి అవసరం. మహిళలకు 75 %ఎస్త్ర% అవసరం. కేవలం 100 %ఎస్త్ర% గులాబీ జామ పండులో 222 %ఎస్త్ర% విటమిన్ సి ఉంటుంది. అయితే నారింజలో 70 %ఎస్త్ర% ఉంటుంది. నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి కలిగి ఉన్న అనేక ఇతర సహజ వనరులు ఉన్నాయి. గులాబీ జామకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఈ పండులో ఫోలేట్, విటమిన్ ఎ, లైకోపీన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. విటమిన్ ఎ, బీటా-కెరోటిన్, లైకోపీన్ యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. బి-కాంప్లెక్స్ సమ్మేళనం అయిన ఫోలేట్ కణాల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. జామకాయలో లభించే పోషకాలు తీవ్రమైన వ్యాధుల నుండి, ముఖ్యంగా కడుపు సంబంధిత వ్యాధుల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచడంలో కూడా సహాయపడతాయి. నారింజ పండ్లను విటమిన్ సితో సహా అనేక పోషకాలకు మంచి వనరుగా పరిగణిస్తారు. అయితే, అనేక ఇతర పండ్లు, కూరగాయలలో నారింజ పండ్ల కంటే సమానంగా లేదా ఎక్కువ మొత్తంలో విటమిన్ సి ఉంటుంది. విటమిన్ సితో పాటు, నారింజ పండ్లలో కాల్షియం, పొటాషియం, విటమిన్ బి1 వంటి ఇతర పోషకాలు ఉంటాయి. నారింజ పండ్లు ఫైబర్‌కు కూడా మంచి మూలం. వైద్యులు తరచుగా నారింజ రసం కాకుండా మొత్తం పండ్లను తినమని సిఫార్సు చేస్తారు. ఇందులో బీటా-క్రిప్టో శాంటోనిన్ ఉంటుంది. ఇది శరీరంలో యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. కణాలను ఆక్సీకరణ నష్టం నుండి రక్షిస్తుంది.ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఉదయం లేదా రాత్రి ఎప్పుడూ నారింజ రసం లేదా పండ్లను తినకండి. మీరు ఈ పండును మధ్యాహ్నం తినవచ్చు. నారింజ ఒక పుల్లని పండు మరియు మంచి మొత్తంలో విటమిన్ సి కలిగి ఉంటుంది.

## దుబ్బ మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి కోసం నిధులు కేటాయించిన ప్రభుత్వం

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ కు సన్మానం చేసిన ఆలయ కమిటీ సభ్యులు



కరీంనగర్/ జమ్మికుంట / సెప్టెంబర్ 23/అక్షరం న్యూస్: జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ దుబ్బ మల్లిఖార్జున స్వామి ఆలయ కాంపౌండ్ అభివృద్ధికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ 9.70 తొమ్మిది లక్షల డెబ్బై వేల రూపాయలు కేటాయించిన హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబుని ఘనంగా సన్మానించి, ఆయనకు కృతజ్ఞతలు తెలిపిన ఆలయ పూజారి మేడిపల్లి వెంకన్న, ఆలయ ఈవో సుభద్ర , ఈసందర్భంగా మేడిపల్లి వెంకన్న మాట్లాడుతూ ప్రణవ్ బాబు నిత్యం హుజూరాబాద్ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారని, అలాగే హుజూరాబాద్ నియోజకవర్గంలోని కమ్యూనిటీ భవనాలకు, దేవాలయాలకు ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువస్తున్నారని, హుజురాబాద్ నియోజకవర్గానికి ప్రణవ్ బాబు తన శక్తికి మించి పని చేస్తున్నారని కొనియాడారు. ఈకార్యక్రమంలో మేడిపల్లి ఓదెలు, మేడిపల్లి శ్రీనివాస్, ఒగ్గు పూజారులు రాజకోంరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెహబూబ్ నగర్ కమీషనర్ పై దాడిని ఖండించిన జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్



కరీంనగర్/జమ్మికుంట /సెప్టెంబర్ 23/అక్షర న్యూస్: మహబూబ్ నగర్ మునిసిపల్ కమీషనర్ ప్రవీణ్ రెడ్డిపై మాజీ ప్రజా ప్రతినిధి బూతులు తిడుతూ దాడి చేయడం శోచనీయమని, అటువంటి వ్యక్తులపై కటిన చర్యలు తీసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ పక్షాన, కమీషనర్ అసోసేషన్ పక్షాన తీవ్రంగా ఖండిచారు. బుధవారం దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడే ఒక అధికారిపై బూతులతో దాడి చేయడం సరైన పద్ధతి కాదని, అధికారితో ఎలా ప్రవర్తించాలో తెలియని వ్యక్తులపై తక్షణమే ప్రభుత్వం, ఉన్నతాదికారులు స్పందించి మున్సిపల్ అధికారులపై, సిబ్బందిపై దాడులు పునరావృతం కాకుండా చూడాలని, మహబూబ్ నగర్ కమీషనర్ పై దాడి చేసిన వ్యక్తిపై నాన్ బెలబుల్ కింద అరెస్టు చేయాలని అయన ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసారు. పగలు అనక, రేయి అనక ప్రజల కోసం, పట్టణ అభివృద్ధి కోసం కష్టించి పనిచేసే డిపార్ట్మెంట్ మున్సిపల్ మాత్రమేనని, ఇలాంటి దాడి చేసిన వ్యక్తిపై భవిషత్తులో ఎన్నికల్లో పోటీ చేయకుండా కటిన చర్యలు తీసుకోవాలని, లేని యెడల ఈ పోరాటం ఆగదని, ఈ పోరాటాన్ని ఉదృతం చేస్తామని, మునిసిపల్ కమీషనర్ ప్రవీణ్ రెడ్డి వెంట జమ్మికుంట మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నామని, ఆయనకు జమ్మికుంట మునిసిపల్ పక్షాన సంఘీభావం తెలిపారు. దాడి చేసిన వ్యక్తిపై కటిన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ.ఈ వికాస్, జే ఏ ఓ, రాజిరెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, సానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, వార్డు ఆఫీసుర్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## మైనారిటీల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- నియోజకవర్గ వ్యాప్తంగా మసీదులో కమ్యూనిటీ హాల్,కబరిస్తాన్, శాదిఖానలకు నిధులు మంజూరు.
- సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ మైనారిటీ సోదరులు.



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 23/అక్షర న్యూస్:
కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఏళ్లుగా ఎదురు చూస్తున్నటువంటి అభివృద్ధి పనులకు ఇప్పుడు మోక్షం లభిస్తుందని దానికి సహకరించిన ప్రణవ్ బాబు కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గ మైనారిటీ సోదరులు.బుధవారం రోజున హుజూరాబాద్ పట్టణంలో బోర్నపల్లిలో గల శాదిఖాన కమ్యూనిటీ హాల్ పది లక్షల రూపాయలు,హుజూరాబాద్ మండల పరిధిలోని కందుగుల కమ్యూనిటీ హాల్ కు పది లక్షలు,పెద్ద పాపయ్యపల్లి కబరిస్తాన్ ప్రహరీ గోడకు అయిదు లక్షలు,వీణవంక మండలం చల్లూరు గ్రామంలో గల హసీర్ ఖానాకు నాలుగు లక్షలు అన్ని మొత్తం కలిపి 29 లక్షల విలువ చేసే నిధులను ఎస్డిఫ్ ఫండ్ ద్వారా ప్రణవ్ బాబు మంజూరు చేపించారని వారికి, జిల్లా మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు,అనంతరం ప్రణవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇవ్వడమే కాకుండా వాటిని ఆచరణలో పెడుతున్నారనీ అన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అధ్వానంగా ఐఏఎస్ అధికారులు పయనించే రహదారి..!

- ఐటిడిఏ రోడ్డు మరమ్మతులు చేపట్టాలి
- సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్
- సిపిఐ ఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన ఐ టి డి ఏ ముందు ధర్నా



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 24 /అక్షరం న్యూస్: ఐఏఎస్ అధికారులైన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి భద్రాచలం సబ్ కలెక్టర్ ప్రతిరోజు పైనుంచి రహదారి అత్యంత అధ్వానంగా తయారైన పట్టించుకునే నాధుడు లేడని గుంటలమయమైన ఐటిడిఏ రోడ్డుని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ ఎం ఆధ్వర్యంలో కొమరం భీమ్ విగ్రహం నుండి నిరసన ప్రదర్శన నిర్వహించి ఐటిడిఏ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ భద్రాచలానికి చెందిన ఇద్దరు ఐఏఎస్ అధికారులు అనునిత్యం పయనించే రోడ్డు ఐటిడిఏ రోడ్డు అని అంతేకాకుండా భద్రాచలం పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ తో సహా ఏ ఇతర ఉన్నత అధికారులైన పయనించే ఈ రహదారి గత ఆరు నెలలుగా గుంతల మయమై అద్వానంగా తయారైన పంచాయతీ అధికారులు గానీ ఆర్ అండ్ బి అధికారులు గానీ పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు అత్యంత రద్దీగా ఉండే ఈ రోడ్డు మరమ్మతులకు నోచుకోకపోవడం వల్ల ఎన్నో ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు. రోడ్డుపై ఏర్పడ్డ గుంతలలో వర్షపు నీరు నిలిచి ద్విచక్ర వాహనాలే కాకుండా ఆటోలు సైతం ప్రమాదాలకు గురవుతున్నాయని అన్నారు. గత రెండు నెలలుగా సిపిఐఎం చేపట్టిన మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా ఐటిడిఏ రోడ్డు సందర్శించగా ఇక్కడి వ్యాపారస్తులు ప్రజలు ఐటిడిఏ రోడ్డు స్థితిపై తమ ఆవేదనను సిపిఐ ఎం నాయకత్వం వద్ద వెల్లబోసుకున్నారని అన్నారు. 43 గిరిజన మండలాలకు జవాబు దారిదితనంగా ఉన్న ఐటిడిఏ కెళ్లే ప్రధాన రహదారి ఇంత అద్వానంగా తయారైతే మారుమూల గిరిజన ప్రాంతాల పరిస్థితి ఏమిటని ఏజే రమేష్ ప్రశ్నించారు. భద్రాచలం గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారిగా ఐటిడిఏ పిఓనే ఉన్న నేపథ్యంలో వెంటనే పంచాయతీ నిధులతోనైనా ఐటీడీఏ ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో సిపిఐ ఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

### రహదారి సమస్యపై ఉన్నత అధికారులతో చర్చించి పరిష్కారం చూపుతాం.ఐటీడీఏ ఏఓ..

ఐటిడిఏ రహదారిని మరమ్మతులు చేపట్టాలని సిపిఐఎం చేపట్టిన ధర్నా వద్దకు వచ్చిన ఐటిడిఏ ఏవో వినతి పత్రాన్ని స్వీకరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రహదారి గుంతల మయం అయిన మాట వాస్తవమేనని సిపిఐ ఇచ్చిన వినతి పత్రంపై ఉన్నతాధికారులకు నివేదించి వీలైన త్వరగా మరమ్మతులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పొరెల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి పుస్తెల జ్యోతి కుంజ శ్రీనివాస్ జీవనజ్యోతి ఎస్ అజయ్ కుమార్ డివైఎఫ్ఐ నాయకులు సతీష్ బాబు ఆది పోసి సీనియర్ నాయకులు బిబిజి తిలక్ పిల్ల ఎంకన్న ఎం సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## హుజూరాబాద్ ప్రభుత్వ దవాఖాన కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలి

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు



కరీంనగర్/హుజూరాబాద్/సెప్టెంబర్ 23/అక్షర న్యూస్:
హుజురాబాద్ ప్రభుత్వ దవాఖానలో సూపర్వైజర్, పేషంట్ కేర్,సెక్యూరిటీ గార్డ్, ఇతరాత్ర పనులు చేయడానికి ప్రభుత్వం వద్ద కాంట్రాక్ట్ తీసుకున్న కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అర్హత లేనటువంటి వ్యక్తులను వేల రూపాయలు వారి వద్ద తీసుకుని ఉద్యోగంలో పెట్టుకోవడం జరిగిందని సంపత్ రావు ఆరోపించారు.దాని కారణం గా హాస్పిటల్ కు వచ్చే రోగులనుసరిగ్గా పట్టించుకోకపోవడమే కాకుండా వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ ఇక్కడ సరైన చికిత్స జరగదని మీరు ప్రైవేట్ హాస్పిటల్స్ కి వెళ్ళండి అని వరంగల్, హన్మకొండ,కరీంనగర్, జమ్మికుంట లాంటి ప్రాంతాలకు పంపించి పేద ప్రజలను ఘోరంగా మోసం చేశారని సంపత్ రావు ఆరోపించారు. ప్రైవేట్ హాస్పటల్స్ తో కుమ్మకై లక్షల రూపాయలు కమిషన్ తీసుకొని రోగులకు తీవ్ర నష్టం చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగుల పైన ఉన్నతాధికారులకు ఫిర్యాదు వెళ్లడంతో జిల్లా కలెక్టర్ దీనిపైన విచారణ జరిపి అక్రమాలు జరిగాయని నిర్ధారన కావడంతో సుమారు 20మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించి చేతులు దులుపుకున్నారని సంపత్ రావు వాపోయారు.కానీ ఎలాంటి అర్హత లేకున్నా వేల రూపాయలు తీసుకొని ఉద్యోగం ఇచ్చిన హాస్పిటల్ కాంట్రాక్టర్ పైన చైర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పేద ప్రజలను (రోగులను) నిండా ముంచడానికి కారణమైన కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకొని అతని కాంట్రాక్ట్ రద్దు చేయాలని సంపత్ రావు డిమాండ్ చేశారు.లేనట్లయితే ఇలాంటి అక్రమార్కులకు (కాంట్రాక్టర్) అడ్డు అదుపు లేకుండా పోతోందని అన్నారు.

## ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్యాత్మిక పర్యటన.

### శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని సందర్శించిన అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ కుమార్ సింగ్ ఐ పి ఎస్...

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 24/ అక్షరం న్యూస్ : శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భద్రాచలం శాంతినగర్ కాలనీలోని శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని భద్రాచలం అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్



కుమార్ సింగ్ ఐ పి ఎస్ సందర్శించారు. మూడవరోజు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తున్న లలితా పరమేశ్వరి అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు.అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలను వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన భద్రాచలంలో ప్రజలకు దేవునిపై ఉన్న భక్తిభావం ఎంతో గొప్పదని ప్రశంసించారు. ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఉత్సవంలో శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి అధ్యక్షులు ఎమ్మెస్ ఎన్ రాజు, కార్యదర్శి భోగాల శ్రీనివాస్ రెడ్డి, భాస్కర రావు, కొడాలి శ్రీనివాస్ సన్, బెల్లంకొండ పుష్పగిరి, బండారు రాము, కొడాలి చంటి, నాగేశ్వరరావు, లక్ష్మణరావు, దుర్గాప్రసాద్, సాయిరాం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పి .వి .టి .జి ( ప్రిమిటివ్ వెర్నరబుల్ ట్రైబుల్ గ్రూప్ ) లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- తెలంగాణ రాష్ట్ర పి .వి .టి .జి ( ప్రిమిటివ్ వెర్నరబుల్ ట్రైబుల్ గ్రూప్ ) ల ఐక్య వేదిక డిమండ్ .
- 28 న భద్రాచలం లో జరిగే ధర్మయుద్ధం మహాసభను జయప్రదం చేయండి . పి .వి .టి .జి నాయకులు పిలుపు .




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 24/ అక్షరం న్యూస్: తెలంగాణ టూరిజం హరిత హెూటల్ , ఫంక్షన్ హల్ నందు తెలంగాణ రాష్ట్ర పి .వి .టి .జి ( ప్రిమిటివ్ వెర్నరబుల్ ట్రిబుల్ గ్రూప్ ) ల రాష్ట్ర స్థాయి ఐక్య సమావేశాము విజయవంతంగా జరిగింది . ఈ సమవేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పి .వి .టి .జి లగా ఉన్న చెంచులు , కోలాంలు , తోటి మరియు కొండరెడ్లు సామజికంగా, విద్య , ఉద్యోగ రంగాలలో పాటు ఆర్థిక , రాజకీయ బాగా వెనుకబడి ఉన్నారు అని అన్నారు . మా జాతులు అంతరించిపోయే ప్రమాదంలొ ఉన్నాయి అని ఆవేదన వ్యక్తం చేసారు . సంక్షేమ రంగాలలో సైతం వీరికి తీవ్ర అన్యాయం జరుగుతుంది అన్నారు . కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలకోట్ల ఖర్చుపెడుతున్నామని చెపుతున్నా ఇప్పటికి వీరి పరిస్తితి అద్వానంగా ఉంది అని అన్నారు . వీరు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారం అవ్వాలి అంటే పి .వి .టి .జి లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమండ్ చేసారు .కార్పొరేషన్ సాధన కొరకు దశలవారీ పోరాటాలు చేయలని పిలుపుని ఇచ్చారు . ఈ కార్యక్రమంలో చహకటి దస్రు , ఆత్రం భీంరావు , కుడిమేత తిరుపతి , నిమ్మల శ్రీనివాస్ , ముర్ల రమేష్ , కథల రామిరెడ్డి , చిప్పల కొమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## దివ్యాంగ చిన్నారికి ఆపన్నహస్తం

### మానవత్వం చాటిన రంజిత్ నాయక్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 24 /అక్షరం న్యూస్ : పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో నివసిస్తున్న 13 ఏళ్ల దివ్యాంగురాలు చిట్టి జీవనోపాధి సమస్యలతో సతమతమవుతోంది. తల్లి అనారోగ్యంతో మంచానికే పరిమితమవ్వగా, అమ్మమ్మ అలిమా సంరక్షణలో ఆ చిన్నారి జీవనం సాగిస్తోంది. పోషణలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని చిట్టి అమ్మమ అలిమా చేతన మీసేవ నిర్వాహకుడు భూక్యా రంజిత్ నాయక్ కు తెలపగా మానవతా దృక్పథంతో స్పందించారు. బుధవారం ఆమె కుటుంబానికి అండగా నిలుస్తూ 25 కిలోల బియ్యంను మదర్ థెరిస్సా వ్యయస్థాపక అధ్యక్షులు కొప్పుల మురళి, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు భూక్యా మాన్ సింగ్ , ప్రభుత్వ ఉపాధ్యాయులు దారావత్ భాస్కర్ చేతుల మీదుగా చిన్నారికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ భూక్యా రంజిత్ నాయక్ లాంటి సేవా దృక్పథాన్ని ఆదర్శంగా తీసుకోని వారికి తోచిన సహాయం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో భూక్యా రంజిత్ నాయక్, కొండపల్లి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై దృష్టి

- మత్స్యకారులు,అధికారులు,నేతలతో కమిటీ
- అసెంబ్లీ కారణంగా ఇప్పుడే రాలేపోతున్నా
- డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడి



అమరావతి,సెప్టెంబర్ 24 అక్షరం న్యూస్ :

ఉప్పాడ మత్స్యకారుల సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని, వాటి పరిష్కారానికిగాను ఉన్నతాధికారులు, మత్స్యకార ప్రతినిధులు, నాయకులతో కమిటీ ఏర్పాటు- చేస్తామని ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. అత్యవసరంగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని అన్నారు. మత్స్యకార కుటుంబాల కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలనన్నారు. అసెంబ్లీ సమావేశాల కారణంగా ... నేరుగా అక్కడికి రాలేకపోతున్నానని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నామన్నారు. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కారం అన్వేషించాలని ఆదేశించానని పవన్ తెలిపారు. రసాయన పరిశ్రమల వ్యర్థాలతో తమ జీవనోపాధిపై ప్రభావం పడుతున్నట్లు- ఉప్పాడ మత్స్యకారులు చేపట్టిన ఆందోళన, వారి సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని చెప్పారు. ఈ మేరకు పవన్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత పరిస్థితుల మూలంగా మత్స్యకార కుటుంబాలు ఎదుర్కొంటు-న్న కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలను. ప్రస్తుతం శాసనసభ సమావేశాల కారణంగా వ్యక్తిగతంగా వచ్చి మత్స్యకారులతో నేరుగా చర్చించలేక పోతున్నాను. వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నాను. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఆదేశించాను. కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీష్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఓ కమిటీని ఏర్పాటు చేస్తాం. దీనిలో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులకు స్థానం ఇవ్వాలని నిర్ణయించాం. సమస్యల పరిష్కారంతోపాటు- జీవనోపాధి మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా ఈ కమిటీ- దృష్టిపెడుతుంది. నష్ట పరిహారం మదింపు గురించి చర్చిస్తుంది. మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి, అమలు చేయదగిన సిఫారసులతో కూడిన నివేదికను కమిటీ- సిద్ధం చేస్తుంది. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని పవన్ పేర్కొన్నారు.

ఇప్పటికే వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని పవన్ తెలిపారు. మరణించిన 18 మంది మత్స్యకారులకి సంబంధించి వారి కుటుంబాలకు చెల్లించాల్సిన బీమా మొత్తం చెల్లింపు, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ దగ్గర దెబ్బతిన్న పడవలకు నష్ట పరిహారం చెల్లింపు అంశాలపై అధికారులతో చర్చించానని.. ఈ మేరకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించానని పేర్కొన్నారు. మచిలీపట్నం, అంతర్వేది తదితర ప్రాంతాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వడంపైనా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించినట్లు- తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కష్ట జీవులకు భరోసా కల్పిస్తుందన్నారు. ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి.. వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని పవన్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత స్వయంగా ఉప్పాడ మత్స్యకారులతో కూర్చొని అన్ని సమస్యలపై సమగ్రంగా చర్చిస్తానని ఆయన తెలిపారు.

## రెండోరోజూ కొనసాగిని ఉప్పాడ ఆందోళన

- రహదారులను దిగ్బంధనం చేసని మత్స్యకారులు
- కలెక్టర్, పోలీస్ అధికారులు వచ్చినా వినని జాలర్లు

కాకినాడ,సెప్టెంబర్ 24అక్షరం న్యూస్ :

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉప్పాడలో మత్స్యకార కుటుంబాలు చేపట్టిన నిరసనలు రెండోరోజు కూడా కొనసాగాయి. ఉదయం 6 గంటల నుంచి కూడలి సమీప ప్రాంత రహదారులన్నీ మూసివేసి మత్స్యకారులు ధర్నా చేపట్టారు. కోనపాపపేట, మూలపేట, అమీనాబాద్ మత్స్యకార గ్రామాల్లో రహదారులు మూసివేశారు. దుకాణాలు తెరవద్దని యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు మత్స్యకారుల వద్దకు జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ వెళ్లి చర్చించారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరఫున ఆయన హామీ ఇచ్చారు. పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ వచ్చేవరకు ధర్నాను ఆపేది లేదని, మత్స్యకారుల సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రస్థాయి చేస్తామని మత్స్యకారులు తెలిపారు. సముద్ర తీరంలో దివీస్, అరబిందో ఇతర పరిశ్రమల ద్వారా వస్తున్న కలుషిత జలాలను సముద్ర తీరంలో కి వదలడంతో మత్స్య సంపద అంతరించిపోతుందని చేపట్టిన మత్స్యకారుల ధర్నా బుధవారానికి రెండో రోజుకు చేరుకుంది. ఉప్పాడ, మూలపేట, కోనపాపేట ప్రధాన రహదారిలో మత్స్యకారులు వేలాదిగా కుటుంబ సభ్యులతో పాల్గొని ధర్నాను నిర్వహిస్తున్నారు. జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. పెద్దగాడి మొగ్గ గ్రామంలో రిలయన్స్ వారు రేషన్ కార్డు ఉన్న మత్స్యకారుడికి రూ.11,500 ప్రతినెల అందిస్తున్నారని ఆ తరహాలోనే ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారుడుకు రూ.50 లక్షలు జనరల్ ఇన్సూరెన్స్ అందివ్వాలని తెలుపుతున్నారు. నేరుగా పవన్ కళ్యాణ్ హాజరై మత్స్యకారుల సమస్యను పరిష్కరించాలని కోరారు. మత్స్యకారులు సమస్యలు పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ సాగిలి షన్మోహన్ పోలీస్ ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు. సమస్య డిప్యూటీ- పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్లిందని మత్స్యకారుల పెద్దలను కమిటీగా నియమించి అధికారులతో కలిసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆదేశించినట్లు- తెలిపారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు, పవన్ కళ్యాణ్ కి అస్వస్థతకు గురి కావడంతో రాలేకపోతున్నట్లు- తెలిపారని సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు ఆలోచించి మత్స్యకారులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ మత్స్యకారులకు సూచించి ఆందోళన విరమించాలని తెలిపారు. దీంతో మత్స్యకారులు తక్షణమే సమస్య పరిష్కరించాలని లేనిపక్షంలో ధర్నాను ఆపేది లేదని ఏకకంఠంతో మత్స్యకారులు తెలపడంతో జిల్లా అధికారులు తిరిగి వెళ్లిపోయారు. ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్డులో రాకపోకలను మత్స్యకారులు నిలుపుదల చేశారు. కోనపాపేట నుండి ఉప్పాడ వరకు రాకపోకలు నిలుపుదల చేయడంతో వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.

# పన్నుల తగ్గింపు..సంస్కరణ అవుతుందా?




హైదరాబాద్,సెప్టెంబర్ 24 (అక్షరం న్యూస్ :

జిఎస్టీ తగ్గింపును సంస్కరణలుగా చెప్పుకుంటూ... .ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు. ఇది ఎలా సంస్కరణ అవుతుందో ప్రధాని మోడీ, ఆయనను కీర్తిస్తున్న వారు చెప్పాలి. ప్రజలు కట్టే పన్నులతో అభివృద్ధి చేశామని చెబుతున్న వారు ఎంతగా వంచిస్తున్నారో అర్థం చేసుకోవాలి. ఎంపిలు, ఎమ్మెల్యేల జీతాలు తగ్గిస్తే సంస్కరణ అనుకోవాలి. వారికి పెన్షన్లు తొలగిస్తే అది కూడా ఓ సంస్కరణగా భావించవచ్చు. గవర్నర్ వ్యవస్థను తొలగిస్తే సంస్కరణ అనుకోవాలి. ఆరోవేలుగా ఉన్న శాసనన మండలులను రద్దు చేస్తే అదీ ఓ సంస్కరణ అనుకోవాలి. అలాగే ఎంపిటిసి, జడ్పీటిసిలను రద్దు చేసినా ఓ సంస్కరణగానే గుర్తించాలి. ఇకపోతే ఉచిత పథకాలను రద్దుచేస్తే సంస్కరణలు అనుకోవచ్చు. కానీ ఇవేవీ చేయకుండా 8ఏళ్ల క్రితం జిఎస్టీని తీసుకుని వస్తూ..ఒకే దేశం ఒకే పన్ను అంటూ గొప్పలు చెప్పుకుని ప్రజలను పన్నుల రూపంలో పీల్చి పిప్పి చేశారు. కానీ ఏనాడు తగ్గించమని అడిగినా ససేమిరా అన్నారు. హెల్త్ స్కీమ్‌లు, ఇన్సూరెన్స్‌ల పైన వేసిన జిఎస్టీని తగ్గించమని పార్లమెంట్ వేదికగా కోరితే నిర్ద్వందంగా తిరస్కరించిన ఘనత ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ది. కనీసం ఆలోచిస్తామని కూడా చెప్పలేదు. స్వయంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నో చెప్పారు. అలాంటి వారు ఇవాళ ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న తరుణంలో జిఎస్టీ స్లాబులను తగ్గించారు. ఇదికేవలం పెంచిన దాంటలో తగ్గింపు మాత్రమే. ఇది సంస్కరణ ఎలా అవుతుందో చెప్పాలి. మోడీని సమర్థిస్తూ..నిత్యం కీర్తిస్తున్న చంద్రబాబు సైతం గొప్ప ఆర్థిక సంస్కరణగా చెప్పుకోవడం, అసెంబ్లీలో తీర్మానం చేయడం విడ్డూరం కాక మరోటి కాదు. ఉమ్మడి ఎపిలో బియ్యం ధరలను పెంచిన చంద్రబాబు ఇప్పుడు ఎందుకు పెంచడం లేదో చెప్పాలి. ఏళ్ల తరబడి ప్రజలను పీల్చి పిప్పి చేసిన అనంతరం వస్తు సేవల పన్ను విధానంలో కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా తీసుకువచ్చిన మార్పుల తీరు చూస్తుంటే ఎంతగా రాజకీయ చతురత చూపాలనుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ చర్యతో భారీ మొత్తంలో పన్నులు తగ్గాయని, సామాన్యులు పండగ చేసుకోవచ్చని పాలకులు చెబుతున్న ప్పటికీ వాటి ఫలితాలు సామాన్యులకు అందడంపై సందేహాలు నెలకొన్నాయి. అయినా ఇంతకాలం ఎందుకు పండగ చేసుకోనీయలేదన్న ప్రశ్నలకుకూడా సమాధానం రావాలి. ఈ నెల 22వ తేదీ నుండి నూతన జిఎస్‌టి విధానం అమలులోకి రాగా, ఒక రోజు ముందు దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దసరా, దీపావళి పండగ సీజన్‌ను 'జిఎస్‌టి సేవింగ్స్ ఫెస్టివల్'గా అభివర్ణించడం మసిపూసి మారేడు కాయ చేయడం అంటారు. ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామిగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీని అభినందిస్తూ అసెంబ్లీ ఉభయ సభల్లోనూ తీర్మానాలు చేసింది. శాసనసభలో జిఎస్‌టి 2.0 వల్ల కలిగే ప్రయోజనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుదీర్ఘ ప్రసంగం చేశారు. అయితే, ప్రధాని నరేంద్రమోడీగానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గానీ ఇన్ని సంవత్సరాల పాటు ప్రజలపై మోపిన భారాన్ని గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం గమనార్హం. అలాగే ఒక కుటుంబానికి కలిగే ప్రయోజనం ఎంతో కూడా వారు చెప్పలేదు. నిజానికి, ఏ వస్తువుపై ఎంత ధర తగ్గుతుందన్న నిర్దిష్టమైన వివరాలను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెల్లడించడంలేదు. ఇప్పటికీ షాపుల వారు మాత్రం పాత ధరలనే అమ్ముతున్నారు. జిఎస్టీ మార్పులపై ప్రకటన చేయడం లేదు. టీవీ షోరూమ్‌లు, కార్ల షోరూమ్‌లలో మాత్రం కొంత హడావిడి కనిపిస్తోంది. ఏకీకృత పన్ను విధానం పేరుతో కార్పొరేట్ల ప్రయోజనాల కోసం జిఎస్‌టిని 2017లో దేశంపై నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం రుద్దింది. దశాబ్దాలుగా అనుసరించిన ఉదారవాద ఆర్థిక విధానాల ఫలితంగా సామాన్యుడి కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గింది.

జిఎస్‌టిలో ఉన్న సంక్లిష్టత, అపరిమిత శ్లాబుల కారణంగా నిత్యావసర ధరలు భారీగా పెరిగి దేశ వ్యాప్తంగా గగ్గోలు చెరేగింది. ప్రతిపక్షాలు దీనిని గబ్బర్‌సింగ్ ట్యాక్స్‌గా అభివర్ణించాయి. మరోవైపు చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు మూతపడి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా తగ్గాయి. అదే సమయంలో ట్రంప్ టారిఫ్‌ల ప్రభావమూ పడింది. దీంతో ప్రజల ప్రయోజనాలు ఎలా ఉన్నప్పటికీ కార్పొరేట్ల కోసమైనా దేశీయ మార్కెట్‌ను పెంచడం కోసం జిఎస్‌టిని తగ్గించక తప్పనిస్థితి ఏర్పడింది. వారికి లాభం చేకూర్చా లంటే జిఎస్టీ తగ్గించాలన్న పరిస్థితి ఎదురయ్యింది. దీనికితోడు చుట్టుపక్కల దేశాల్లో ప్రజల్లో అసహనం పెల్లుబికింది. ఇవన్నీ గమనించిన ఏలినవారు జిఎస్టీ తగ్గించడం తప్పదని గుర్తించారు. కార్పోరేట్లు కూడా ధరల తగ్గింపు గురించి ఇచ్చిన సూచనలు పాటించారని అర్థం అవుతోంది. అదే సమయంలో ధరలను నేరుగా తగ్గించే అవకాశాలను మాత్రం పరిశీలించడం లేదు. స్టీలు, సిమెంట్, ఔషధాల ధరలను తగ్గించడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 55 లక్షల కోట్ల రూపాయలను గత ఏడు సంవత్సరాల్లో జిఎస్‌టి ద్వారా ప్రజల మూలుగలు పిండి మోడీ సర్కారు వసూలు చేసింది. దేశంలో కోట్లాది మందికి ఉపాధి కల్పించే చేనేత రంగానికి అవసరమయ్యే ముడి సరుకులను అదే శ్లాబులో ఉంచారు. కొన్ని రకాల ఔషధాలను జీరో శ్లాబులో ఉంచినట్లు- చెబుతున్నప్పటికీ, వాటి తయారీకవసరమైన ముడి పదార్థాలపై పన్ను విధించారు. జిఎస్‌టి అమలులోకి వచ్చిన 24 గంటల తరువాత కూడా పాలతో పాటు- నిత్యావసర వస్తువుల ధరలు తగ్గలేదు. పాత స్టాక్‌కు తగ్గింపు వర్తించదని అంటున్నారు. పలు సంస్థలు తమ ఉత్పత్తుల ధరలను కొద్ది రోజుల కిందటే పెంచాయి. వీటిపై జిఎస్‌టిని తగ్గించినా,పెద్దగా ఫలితం కనిపించడంలేదు. సామాన్యుడికి ప్రయోజనం కలిగించాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఏమాత్రం ఉన్నా జిఎస్‌టి రేట్ల తగ్గింపు వివరాలను నిర్దిష్టంగా సరుకుల వారీగా ప్రకటించాలి. అలాగే కరోనా తరవాత ఇబ్బడిముబ్బడిగా పెంచిన ఔషధాల ధరలను తగ్గించాలి. రాజకీయనాయకులు జీతభత్యాలను వెంటనే తగ్గించాలి. రాజకీయ నాయకులకు పెన్షన్లు ఎత్తేయాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటి చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. అప్పుడే దేశీయ ఉత్పత్తులకు, ఎంఎస్‌ఎంఇలకు ఊతం లభిస్తుంది. ఈవిషయాలపై స్పష్టత ఇస్తే..అందుకు అడుగులు వేస్తే వాటిని మాత్రమే సంస్కరణలు అనవచ్చు.

# కృష్ణా జలాలపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

- ఉత్తమ్, రేవంత్ మాటలకు పోలికేది
- చెరో మాట మాట్లాడుతూ పోతే ఎలా
- ఆల్మట్టి ఎత్తుపై ఎందుకు స్పందించరు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్,సెప్టెంబర్ 24 అక్షరం న్యూస్ :

కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని హరీశ్‌రావు విమర్శించారు.

ఒకవైపు చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆలమట్టి ఎత్తుపై మౌనం వహిస్తున్నారని నిలదీశారు. రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా అన్నారు.కృష్ణా జలాల్లో వాటా విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మల్లా పాత పాటే పాడిండు. ఉత్తర కుమార ప్రగల్భాలే పలికిండు. బేసిన్ల గురించి బేసిక్స్ తెల్వదు, నీళ్ల వాటా గురించి నీళు నములుతారు. కనీస అవగాహన లేని, తెలంగాణ సోయి లేని ఇట్లాంటి దద్దమ్మలు మనకు ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి కావడం మన దౌర్భాగ్యం. ఉత్తం కుమార్ రెడ్డి నిన్న ఏం మాట్లాడిండు.. కృష్ణా జలాల్లో 763 టీ-ఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినం అని గొప్పగ చెప్పిండు. రైట్ షేర్ కోసం నేనే స్వయంగా ట్రిబ్యునల్ ముందు అటెండ్ అయినట్లు చెప్పుకున్నడు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.వీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉందని హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి చెప్పింది కరెక్టా? లేదా నీళ్ల మంత్రి చెప్పింది కరెక్టా? అసలు ఎవరిది కరెక్టు? కనీస అవగాహన లేకుండా ఎట్ల మాట్లాడుతున్నరు. కనీసం ప్రిపరేషన్ లేకుండా ఇలా ఎన్నాళ్లు ఉంటారని హరీశ్‌రావు నిలదీశారు.

# జి యస్ టి తగ్గింపు ప్రజలకు దసరా కానుక

**బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 24 /అక్షరం న్యూస్ : పట్టణంలోని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీ కుంజా ధర్మా గారి నివాసంలో ఈరోజు ఉదయం ప్రెస్ మీట్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్ను భారాన్ని తగ్గించడం పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 80 శాతం వస్తువులపై పన్నులు తగ్గించడం ఇదే మొదటిసారి జరుగుతుందని, ఈ నిర్ణయాన్ని చారిత్రకంగా అభివర్ణించారు.


ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వం ఐదు పన్ను స్లాబులను రద్దు చేసి మూడు అంచెల విధానాన్ని ప్రవేశపెట్టారని వివరించారు. నిత్యావసర వస్తువులకు 5 శాంతం సాధారణ వస్తువులకు 18 శాంతం విలాసవంతమైన మరియు హానికరమైన వస్తువులకు 40 శాంతం పన్ను విధించబడుతున్నదని చెప్పారు



99శాంతం నిత్యావసర వస్తువులను 5 శాంతం స్లాబ్‌లోకి మార్చడం ద్వారా ప్రజలకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని, అలాగే "మేడ్ ఇన్ ఇండియా" ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా దేశ అభివృద్ధికి దోహదం అవుతుందని ఆయన పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం 'ఆత్మనిర్భర్ భారత్' వైపు తీసుకుంటున్న దిశలో ఇది ఒక ముఖ్యమైన అడుగు అని తెలిపారు.ఈ సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో డాక్టర్ టీ. పాపయ్య బీజేపీ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, పేరం ఉపేందర్, సీనియర్ నాయకులు మలిశెట్టి రామ్మోహన్ రావు, ఓబీసీ మోర్చ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కనసాని శ్రీనివాస్, రామాచారి, మండల ఉపాధ్యక్షులు అల్లాడి వెంకట సుబ్బారావు,అఖిల భారత మానవ హక్కుల సంఘం అధ్యక్షులు కృష్ణ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నాగ్ వందో సినిమాపై సర్వత్రా చర్చ

**తమిళ డైరెక్టర్ రా కార్తీక్ దర్శకత్వంలో అంటూ చక్కర్లు**



ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగ్ ఇటీ-వలే కూలీ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన విషయం తెలిసిందే. ఇక నాగార్జున కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై కొత్త అప్‌డేట్ ఎప్పుడెప్పుడొస్తుందా..? అని మూవీ లవర్స్‌తోపాటు- అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి కోసం నాగ్ వందో సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు కార్తీక్ డైరెక్ట్ చేయబోతున్నాడట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఫిక్స్ అయినట్టు- సమాచారం. రాబోయే రోజుల్లో నాగ్ 100 సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలపై స్పష్టత రానుంది. యూనిక్ స్టోరీ -టె-ల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన మార్క్ చూపించే రా కార్తీక్ నాగార్జున కెరీర్ మైల్‌స్టోన్ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ రా కార్తీక్ నాగ్ కోసం ఎలాంటి కథను సిద్ధం చేశాడు. కూలీలో తొలిసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించిన నాగార్జున మరి రా కార్తీక్‌తో ఎలాంటి కథ చేయబోతున్నాడన్నది అందరిలో ఉత్కంఠ నెలకొంది.

## సైయారా మోజులో కొట్టుకుపోయిన తన్వి ది గ్రేట్




**శ్రమ వృధా అయ్యిందంటూ అనుపమ్ ఖేర్ ఆవేదన**

ఇటీవల విడుదలై యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న చిత్రం 'సైయారా' . చిన్న సినిమాగా వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే ఈ విజయం పై ప్రముఖ నటుడు, దర్శకుడు అనుపమ్ ఖేర్ కొంత అసమనంగా ఉన్నారు. కారణం తాను దర్శకత్వం వహించిన 'తన్వి ది గ్రేట్' కూడా అదే రోజు విడుదలైంది, కానీ 'సైయారా' హిట్ కావడంతో..తన సినిమా ఎవరు గుర్తించలేదు..దీంతో 'తన్వి ది గ్రేట్' కోసం నాలుగేళ్లు కష్టపడ్డాను. ఒక సంవత్సరం స్క్రిప్ట్ రాయడానికి, ఇంకో సంవత్సరం సంగీతానికి సమయం కేటాయించాను. కానీ 'సైయారా' తో పాటు- మా సినిమా విడుదల కావడం దురదృష్టం 'తన్వి ది గ్రేట్' డిజాస్టర్‌గా మిగిలిపోయింది. నా వెంట ఉన్న 200 మందికి పైగా టీమ్ సభ్యుల కష్టం వృధా అయిందని అనుపమ్ చెప్పారు. అదే సందర్భంలో ఆయన సినిమా ఎదుర్కొన్న ఇబ్బందులు గురించి కూడా ప్రస్తావించారు.. విడుదలకు ముందే ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్నాం. భారీ బడ్జెట్ కావడంతో ఖర్చుల కోసం స్నేహితుల సహాయం తీసుకున్నా. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శించాం, రాష్ట్రపతికి కూడా చూపించాం. అందరూ ప్రశంసించారు కానీ, ప్రేక్షకులు మాత్రం గుర్తించలేదు.. ఒకటి మాత్రం అర్థం అయింది. ప్రపంచం ఒక ప్రేమకథను చూడాలనుకుంది. అందుకే 'సైయారా' విజయాన్ని సొంతం చేసుకుంది. ఇండస్ట్రీలో పరిస్థితులు ఇలాగే ఉంటాయి. రెండు సినిమాలు ఒకేసారి విడుదలైతే, విజయం సాధించిన చిత్రం కోసం.. ఇంకో సినిమా 400 థియేటర్లలో రిలీజ్ అయిన కూడా పట్టించుకోరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# పవన్ అభిమానుల సందడే సందడి

**ఐమాక్స్ వద్ద భారీ కటౌట్‌తో హంగామా**

హైదరాబాద్ ప్రసాద్ ఐమాక్స్ వద్ద పవన్ కళ్యాణ్ అభిమానులు సందడి చేశారు. పవన్ నటించిన ఓజీ గురువారం విడుదల కానున్న సందర్భంగా అభిమానులు ఐమాక్స్ వద్ద భారీ కటౌట్‌ను ఏర్పాటు- చేసి బాణాసంచా వెలుగుల్లో దాన్ని ఆవిష్కరించారు. అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ప్రసాద్ ఐమాక్స్ వద్ద పండుగ వాతావరణం నెలకొంది. మరోవైపు బుధవారం రాత్రి 10 గంటల నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఓజీ ప్రీమియర్ షోలు ప్రదర్శించనున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ యాక్షన్ మూవీ ఓజి సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ప్రీమియర్ షోస్ టికెట్స్ కు ఎక్కడాలేని డిమాండ్ ఉంది. మరి ముఖ్యంగా నైజాంలో ఒక్కో టికెట్ రూ. 1200 నుండి రూ. 2000 వరకు పలుకుతోందట. పవర్ స్టార్ కొడుకు అకిరా నందన్ క్షప సినిమాను ఎక్కడ చూడబోతు న్నాడు అనే క్యూరియాసిటీ- అందరిలోనూ నెలకొంది. అకిరా హైదరాబాద్ బాలానగర్ లో ఉన్న మైత్రి విమల్ థియేటర్ లో చూడబోతున్నాడు. అకిరాతో పాటు- దర్శక దిగ్గజం రాజమౌళి, కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కూడా ఈ ప్రీమియర్ కు రాబోతున్నాట్టు- తెలుస్తోంది. అకిరా వస్తుండడంతో ఈ ప్రీమియర్ ను భారీ స్థాయిలో సెలెబ్రేట్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు పవర్ స్టార్ అభిమానులు. మరోవైపు అనకాపల్లి నుండి అమెరికా వరకు ఓజి సెలెబ్రేషన్స్ ను కనివిని ఎరుగని రీతిలో చేస్తున్నారు ఫ్యాన్స్. వింటేజ్ పవన్ కళ్యాణ్ ను మరోసారి సిల్వర్ స్క్రీన్ పై చూడబోతున్నామని ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టుకున్నారు.




# నేడు విడుదలవుతున్న పవన్ ఓజి

**మిరాయ్ థియేటర్ల ఓజి సందడి**

పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన చిత్రం 'ఓజీ' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తోన్న ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం కోసం 'మిరాయ్' నిర్మాత విశ్వప్రసాద్ ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 12న తేజ సజ్జా నటించిన 'మిరాయ్' ప్రపంచవ్యాప్తంగా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికీ ఈ చిత్రం ప్రదర్శితమవుతోన్న థియేటర్స్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత విశ్వప్రసాద్ పవన్‌కల్యాణ్ కోసం గొప్ప నిర్ణయం తీసుకున్నారు.






సెప్టెంబర్ 25న 'మిరాయ్' థియేటర్స్ కొన్నింటిలో 'ఓజీ'ని ప్రదర్శించేందుకు అనుమతి ఇచ్చారు. మళ్లీ సెప్టెంబర్ 26 నుంచి యధాతథంగా ఆ థియేటర్స్‌లో 'మిరాయ్'ను ప్రదర్శించనున్నారు. దీంతో విశ్వప్రసాద్ నిర్ణయంపై పవన్ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. నార్త్ అమెరికాలో ఓజీ సినిమా డిజిటల్ ప్రింట్‌లు ఇంకా అందలేదని, కొన్ని కారణాల వల్ల కెనడాలో ఓజీ సినిమాను ప్రదర్శించడం లేదని ఇటీవల నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఇప్పుడు వీటికి లైన్ క్లియరైంది. ప్రింట్‌లు అందినట్లు- డిస్ట్రిబ్యూటర్లు ఎక్స్ వేదికగా తెలిపారు.

# ఆస్ట్రేలియా గడ్డపై భారత అండర్ 19 జట్టు జైత్ర యాత్ర

**51 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాపై విజయం**

**విధ్వంసం సృష్టించిన వైభవ్ సూర్యవంశీ**

ఆస్ట్రేలియా గడ్డపై భారత అండర్ 19 జట్టు దుమ్మురేపుతోంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఆయుష్ మాత్రే సారథ్యంలోని భారత కుర్రాళ్ల జట్టు 51 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా అండర్ 19 టీమ్‌ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. వైభవ్ సూర్యవంశీ(68 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో 70), విహాన్ మల్హోత్ర(74 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 70), అభిజ్ఞాన్ కుందు(64 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 71) హాఫ్ సెంచరీలతో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు.కెప్టెన్ ఆయుష్ మాత్రే(0, 3/27) బ్యాటింగ్‌లో విఫలమైన బౌలింగ్‌లో మూడు వికెట్లు తీసాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత అండర్ 19 జట్టు 49.4 ఓవర్లలో 30 పరుగులకు ఆలౌటైంది. ఆస్ట్రేలియా అండర్ 19 బౌలర్లలో విల్ బైరమ్ మూడు వికెట్లు తీయగా.. యశ్ దేశ్‌ముఖ్ రెండు వికెట్లు పడగొట్టాడు. బార్టన్, స్నిల్లర్, జాన్ జేమ్స్, ఆర్యన్ శర్మ తలో వికెట్ తీసారు.అనంతరం ఆస్ట్రేలియా అండర్ 19 జట్టు 47.2 ఓవర్లలో 249 పరుగులకు ఆలౌటైంది. జయ్‌డెన్ డ్రాపర్(72 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్స్‌లతో 107) సెంచరీతో రాణించినా ఫలితం లేకపోయింది. ఆర్యన్ శర్మ(44 బంతుల్లో 2 ఫోర్లతో 38) పర్వాలేదనిపిం చగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత అండర్ 19 బౌలర్లలో ఆయుష్ మాత్రే(3/27) మూడు వికెట్లు తీయగా.. కాన్షిక్ చౌహాన్(2/50) రెండు వికెట్లు పడగొట్టాడు. కిషన్ కుమార్, ఆర్ఎస్ అంబ్రిష్, ఖిలన్ పటేల్, విహాన్ మల్హోత్ర తలో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో సూర్యవంశీ కొట్టిన ఓ సిక్సర్ స్టేడియం బయట పడింది.ఇరు జట్ల మధ్య మూడో వన్డే శుక్రవారం బ్రిస్బేన్ వేదికగా జరగనుంది. అనంతరం ఇరు జట్ల మధ్య రెండు టెస్ట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. బ్రిస్బేన్ వేదికగానే సెప్టెంబర్ 30 నుంచి తొలి టెస్ట్, అక్టోబర్ 7 నుంచి మకే వేదికగా రెండో టెస్ట్ జరగనుంది.



## ఓజి కథపై పలు రకాల చర్చలు



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మోస్ట్ అవైటెడ్ సినిమా ఓజి ..యంగ్ దర్శకుడు సుజిత్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. తమిళ భామ ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటిస్తుండగా బాలీవుడ్ హీరో ఇమ్రాన్ హష్మీ విలన్ గా నటించాడు. టాలీవుడ్ సెన్సేషన్ తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను డివివి ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్ పై దానయ్య నిర్మించారు. ఈ సినిమా పూర్తి అవుట్ అండ్ అవుట్ యాక్షన్ సినిమాగా వస్తోంది. ఇక కథ విషయానికి వస్తే ఒకప్పుడు ముంబై మాఫియాను ఏలిన గ్యాంగ్ స్టర్ ఓజి . ముంబై మొత్తాన్ని తన కనుసైగలతో శాసిస్తాడు. కానీ ఒక బలమైన కారణంగా ఉన్నట్టుండి మాఫీయాను వదిలేసి ఎక్కడో దూరంగా బ్రతుకుతుంతాడట. ఓజి వెళ్ళిపోవండం ఇమ్రాన్ హష్మీ మాఫియను తన గుప్పిట్లో పెట్టుకోవాలని, ఆధిపత్యం చెలాయించాలని చూస్తడట. ఈ క్రమంలో ఓజి ఫ్యామిలీ జోలికి వేల్తాడట. దాంతో అజ్ఞాతం వీడి ఈసారి తన కొడుకుని, ఫామిలీని రక్షించుకోవడం కోసం ముంబై తిరిగివచ్చిన ఓజి చేసే విధ్వంసం మాములుగా ఉండదట. ముంబై తిరిగి వచ్చిన ఓజీకి అలాగే ఓమికిమధ్య జరిగే సంఘర్షణ నెక్స్ట్ లెవల్ లో ఉండబోతుందట. కాస్త అటు- ఇటుగా ఈ సినిమా అజిత్ కుమార్ గుడ్ బ్యాడ్ అగ్లీ ని పోలిఉంటుందని టాలీవుడ్ సర్కిల్స్ లో టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్ గురించి మాత్రం ఓ రేంజ్ లో చెప్పుకుంటున్నారు.

## సాయిపల్లవికి కలైమామణి పురస్కారం



తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కలైమామణి వ్ు ర స్కా రా ల ను బ ు ధ ,ి వా ర ం ప్రకటించింది. సాయి పల్లవి, ఏస్‌జే సూర్యలతో పాటు- మరో 90 మందికి ప్రభుత్వం ఈ అవార్డు లను ప్రకటించింది. కళారంగం లో ప్రతిభ కనబరుస్తోన్న వారికి ప్రతి ఏడాది ఈ వ్ు ర స్కా రా ల ను అందిస్తారు. 2021, 2022, 2023 సంవత్సరాలకు గాను ఏడాదికి 30 మందికి చొప్పున బుధవారం 90 మంది కళాకా రులకు ప్రభుత్వం కలైమామణి అవార్డులు ప్రకటించింది. 2021 సంవత్సరానికి గాను నటి సాయిపల్లవి, నటుడు, దర్శకుడు ఎస్.జె.సూర్య సహా ఐదుగురు అవార్డును సొంతం చేసుకున్నారు. 2023కు సంగీత దర్శకుడు అనిరుధ్‌తో పాటు- మరో ఆరుగురు కలైమామణి పురస్కారాన్ని అందుకోనున్నారు. జాతీయ పురస్కారాల విభాగంలో ప్రముఖ నేపథ్య గాయకుడు కె.జె.ఏసుదాస్‌కు ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పురస్కారాన్ని ప్రకటించారు. అక్టోబరులో ఈ పురస్కారాల ప్రదానోత్సవం జరగనుంది.

## లంక ఫైనల్ ఛాన్స్ క్లిష్టం

ఆసియాకప్ 2025లో గత ఎడిషన్ రన్నరప్ శ్రీలంక ప్రస్తానం దాదాపుగా ముగిసింది. చావో రేవోలాంటి మ్యాచ్ లో పాక్ చేతిలో 5 వికెట్లతో పరాజయం పాలైంది. మంగళవారం దుబాయ్ లో జరిగిన సూపర్- 4 మ్యాచ్ లో టాస్ ఫస్ట్ బ్యాటింగ్ చేసిన లంక.. బ్యాటింగ్ వైఫల్యంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 133 పరుగులు చేసింది. ఆల్ రౌండర్ కమిందు మెండిస్ సూపర్బ్ ఫిఫ్టీ (44 బంతుల్లో 50, 3 ఫోర్లు, 2 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. షాహిన్ షా అఫ్రిదికి మూడు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ ను 18 ఓవర్లలోనే 5 వికెట్లకు 138 పరుగులు చేసి పాక్ పూర్తి చేసింది. ఆల్ రౌండర్ మహ్మద్ నవాజ్ (24 బంతుల్లో 38 నాటౌట్, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) బాధ్యాతాయుత ఇన్నింగ్స్ తో చివరికంటా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. బౌలర్లలో మహీషా తీక్షణ, వనిందు హసరంగాకు రెండేసి వికెట్లు దక్కాయి. తాజా ఓటమితో లంక టోర్నీ నుంచి దాదాపు నాకౌట్ కాగా, ఫైనల్ ఆశలను మాత్రం పాక్ సజీవంగా ఉంచుకుంది. బుధవారం భారత్, బంగ్లాదేశ్ మధ్య సూపర్-4 మ్యాచ్ జరుగుతుంది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన లంకను షాహిన్ షా అఫ్రిదీ దెబ్బ తీశాడు. ఆరంభంలోనే ఓపెనర్లు పతుమ్ నిసాంక (8), వికెట్ కీపర్ బ్యాటర్ కుశాల్ మెండిస్ డకౌట్ తో పెవిలియన్ కు పంపాడు. దీంతో 18 పరుగులకే ఓపెనర్ల వికెట్లను లంక కోల్పోయింది. ఈ దశలో కెప్టెన్ చరిత్ అసలంక (20) కాసేపు వికెట్ల పతనాన్ని ఆపే ప్రయత్నం చేశాడు. మరో ఎండ్ లో మాత్రం కమిందు.. ఒంటరి పోరాటం చేశాడు. వేగంగా స్ట్రైక్ రొటేట్ చేస్తూ, వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదాడు. అతనికి వనిందు హసరంగా (15), చమ్మిక కరుణరత్నే (17 నాటౌట్) చక్కని సహకారం అందించారు. ముఖ్యంగా కరుణరత్నే తో కలిసి 7వ వికెట్ కు 43 పరుగులను కమిందు నమోదు చేశాడు. ఈ క్రమంలో 43 బంతుల్లో ఫిఫ్టీని పూర్తి చేసుకున్నాడు. మిగతా బౌలర్లలో హారీస్ రవూఫ్, హుస్సేన్ తలత్ కు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేజింగ్ లో తలత్ జట్టును ఆదుకున్నాడు. బౌలింగ్ లో రెండు వికెట్లను తీసిన తలత్.. బ్యాటింగ్ లో అజేయంగా నిలిచి, జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. అంతకుముందు చిన్న టార్గెట్ ఛేజింగ్ లో పాక్ తడబడింది.

# బంగ్లాపై సరికొత్త చరిత్రకు సిద్ధమైన హార్దిక్



సియా కప్ సూపర్ ఫోర్‌లో పాకిస్థాన్‌ను ఓడించిన తర్వాత, భారత క్రికెట్ జట్టు ఇప్పుడు బంగ్లాదేశ్‌తో తలపడేందుకు సిద్ధంగా ఉంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలిస్తే నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. బంగ్లాదేశ్‌తో జరిగే ఈ మ్యాచ్‌లో అందరి దృష్టి హార్దిక్ పాండ్యాపైనే ఉంటుంది. చరిత్ర సృష్టించడానికి అతను మైదానంలోకి దిగనున్నాడు. స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ అంతర్జాతీయ టీ20ల్లో ఒక ప్రధాన మైలురాయిని చేరుకోవడానికి కేవలం మూడు వికెట్ల దూరంలో ఉన్నాడు. బంగ్లాదేశ్‌పై చరిత్ర సృష్టించాలని అతను లక్ష్యంగా పెట్టుకున్నాడు. అతను మూడు వికెట్లు పడగొట్టగలిగితే 100 వికెట్లు చేరుకుంటాడు. ఈ ఘనత సాధించిన రెండవ భారతీయ ఆటగాడిగా నిలుస్తాడు. ఈ ఘనత సాధించిన ఏకైక ఆటగాడు ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్. ఈ ఆసియా కప్‌లో ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను ఈ ఘనత సాధించాడు.ఈ ఫార్మాట్‌లో హార్దిక్ పాండ్యా భారత జట్టు తరపున రెండవ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్, 118 మ్యాచ్‌ల్లో 26.63 సగటుతో 97 వికెట్లు పడగొట్టాడు. అర్ష్‌దీప్ సింగ్ అగ్రస్థానంలో ఉన్నాడు. హార్దిక్ ఇప్పటివరకు నాలుగు ఆసియా కప్ మ్యాచ్‌ల్లో మూడు వికెట్లు పడగొట్టాడు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన చివరి సూపర్ 4 మ్యాచ్‌లో, అతను మూడు ఓవర్లలో 29 పరుగులకు 1 వికెట్ తీసుకున్నాడు. ఆఫ్ఘనిస్తాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ 103 మ్యాచ్‌ల్లో 13.93 సగటుతో 173 వికెట్లు పడగొట్టి, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.టీమిండియా సమీకరణం చాలా సులభం. బంగ్లాదేశ్ లేదా శ్రీలంకను ఓడించి ఫైనల్‌లో స్థానం సంపాదించుకుంటుంది. రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోతే వారు ఇతర జట్లపై ఆధారపడవలసి వస్తుంది. భారత జట్టు ఓడిపోతే, శ్రీలంక ఆశలు సజీవంగానే ఉంటాయి. అయితే, ఇది చాలా అసంభవం అనిపిస్తుంది.

## ఆసీస్‌కు భారీ ఆధిక్యం!

- ఆస్ట్రేలియా-ఏతో సన్నాహక సిరీస్
- తీవ్రంగా నిరాశపరిచిన భారత ఆటగాళ్లు

ఆస్ట్రేలియా-ఏతో జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ సిరీస్‌లో భారత బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. వెస్టిండీస్ పర్యటనకు ముందు సన్నాహకంగా ఈ సిరీస్ ఆడుతున్న భారత ఆటగాళ్లు తీవ్రంగా నిరాశపర్చారు. టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్(11), దేవదత్ పడిక్కల్(1), ధ్రువ్ జురెల్(1), తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి(1) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు.సాయి సుదర్శన్(140 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 75) ఒక్కడే హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేయగా.. నారాయణ్ జగదీషన్(45 బంతుల్లో 6 ఫోర్లతో 38)పర్వాలేదనిపించాడు. దాంతో భారత్-ఏ జట్టు 52.5 ఓవర్లలో 194 పరుగులకు కుప్పకూలింది. ఆస్ట్రేలియా బౌలర్లలో హెన్రీ థోర్న్టన్(4/36) నాలుగు వికెట్లు తీయగా.. టాడ్ ముర్ఫీ(2/48) రెండు వికెట్లు పడగొట్టాడు. విల్ సథర్లాండ్, కోరీ రోచిసియోలి, కూపర్ కొన్నోల్లీ చెరో వికెట్ తీసారు. దాంతో ఆస్ట్రేలియాకు 226 పరుగుల భారీ భాగస్వామ్యం దక్కింది.ఈ భారీ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 16 పరుగులు చేసింది. క్రీజులో కెప్టెన్ నాథన్ మెక్‌స్వీనీ(11 బ్యాటింగ్) ఉండగా.. సామ్ కోన్‌స్టాన్(3), కాంప్‌బెల్ కెల్లవే(0), ఒలివర్ పీక్(1) నిరాశపర్చారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్, గుర్నూర్ బ్రార్, మానవ్ సుతార్ తలో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 420 పరుగుల భారీ స్కోర్ చేసింది. జాక్ ఎడ్వర్డ్స్(88), నాథన్ మెక్‌స్వీనీ(74), టాడ్ మర్ఫీ(76) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో మానవ్ సుతార్(5/107) ఐదు వికెట్లు తీయగా. గర్నూర్ బ్రార్ (3/75) మూడు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ చెరో వికెట్ తీసారు. వెస్టిండీస్‌తో సిరీస్‌కు ముందు భారత ఆటగాళ్ల వైఫల్యం ఆందోళనకు గురిచేస్తోంది.

# ఐసీసీ ర్యాకింగ్స్‌లో అగ్రస్థానంలో అభిషేక్ శర్మ

### 907 రేటింగ్ పాయింట్లతో అభిషేక్ టాప్ ప్లేస్‌లో



ఆసియా కప్‌లో రాణిస్తున్న టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ తాజా ఐసీసీ ర్యాకింగ్స్?లో అగ్రస్థానం నిలబెట్టుకున్నాడు. 907 రేటింగ్ పాయింట్లతో అభిషేక్ టాప్? ప్లేస్?లో ఉన్నాడు. అతడి తర్వాత ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ (844 రేటింగ్స్) రెండో ప్లేస్?లో ఉన్నాడు . ఇక టీమ్‌ఇండియా మరో యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ ఒక స్థానం మెరుగుపర్చుకున్నాడు. 791 రేటింగ్స్?తో ప్రస్తుతం తిలక్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. కెప్టెన్ సూర్యకమార్ కూడా (729 రేటింగ్స్) ఒక స్థానం మెరుగుపర్చుకొని ఆరో ప్లేస్? దక్కించుకున్నాడు. ఇలా టాప్ -10లో ముగ్గురు టీమ్‌ఇండియా ప్లేయర్లు ఉన్నారు. 25ఏళ్ల అభిషేక్ గతేడాదే అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేశాడు. అప్పట్నుంచి 21 మ్యాచ్?లు ఆడిన అభిషేక్ 197.21 స్ట్రైక్ రేట్?తో 708 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. తాజా ర్యాంకింగ్స్?తో అభిషేక్ అరుదైన రికార్డ్ సాధించాడు. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్?లో 900 రేటింగ్ పాయింట్లు సాధించిన భారత మూడో బ్యాటర్?గా అరుదైన ఘనత సాధించాడు. అభిషేక్? కంటే ముందు సూర్యకుమార్ యాదవ్ 912, విరాట్ కోహ్లీ (909 ఆల్?టైమ్ బెస్ట్) ఉన్నారు.భారత్ వచ్చే నెలలో ఆస్ట్రేలియా పర్యటను వెళ్లనుంది. ఈ పర్యటనలో మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్?ల సిరీస్?లు ఆడాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రస్తుతం టీ20 జట్టులో ఉన్న అభిషేక్, ఈ పర్యటనతో వన్డేల్లోనూ అరంగేట్రం చేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అతడి పేరను వన్డే సిరీస్?కు పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే మరో యంగ్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ గురించి ప్రస్తుతానికైతే ఎలాంటి అప్డేట్ లేజు. కానీ అభిషేక్?ను ఎంపిక చేస్తారని మాత్రం తెలుస్తోంది. మరోవైపు బౌలింగ్ విభాగంలో పాకిస్థాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ ఏకంగా 12 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్?లో రాణిస్తున్న అబ్రార్ ర్యాంక్?లో భారీ మార్పు వచ్చింది. అతడు 12 స్థానాలు మెరుగుపర్చుకొని టాప్ 5లోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం 703 రేటింగ్స్?తో నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రహ్మాన్ (660 రేటింగ్స్?) ఆరు స్థానాలు మెరుగుపడి టాప్ 10లోకి ఎంట్రీ ఇచ్చాడు. ప్రస్తుతం అతడు 9వ ప్లేస్?లో కొనసాగుతున్నాడు. ఇక ఈ లిస్ట్?లో భారత్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (747 రేటింగ్స్)తో టాప్‌లో ఉన్నాడు.

## అబ్రార్‌కు హసరంగ స్ట్రాంగ్ రిప్లై

ప్రత్యర్థి ఎవరైనా సరే ఆసియా కప్‌లో పాకిస్థాన్ ఆటగాళ్ల తీరు మాత్రం మారడం లేదు. కవ్వింపు చర్యలు మ్యాచ్ మ్యాచ్‌కూ పెరిగిపోతున్నాయి. తాజాగా శ్రీలంకతో మ్యాచ్?లోనూ మైదానం హీట్ ఎక్కింది. శ్రీలంక బ్యాటింగ్ చేస్తున్న సమయంలో పాకిస్థాన్ బౌలర్ అబ్రార్ అహ్మద్, శ్రీలంక ప్లేయర్ వానిందు హసరంగను ఔట్ చేశాడు. అనంతరం హసరంగను రెచ్చగొట్టే విధంగా అబ్రార్ సెలబ్రేషన్ చేసుకోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.ఈ మ్యాచ్?లో తొలుత శ్రీలంక బ్యాటింగ్‌కు దిగింది. అయితే లంక బ్యాటింగ్ అంత ఆశించిన స్థాయిలో సాగలేదు. 58 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి లంక కష్టాల్లో పడింది. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన హసరంగా, కమిందు మెండిస్‌తో జత కట్టాడు. అతడితో భాగస్వామ్యం నిర్మించే బాధ్యత తీసుకున్నాడు. 13 బంతుల్లోనే 15 పరుగులు బాది (2 ఫోర్లు) మంచి టచ్‌లో కనిపించాడు.అయితే అతడిని అబ్రార్ 12.1 ఓవర్ వద్ద ఓట్ చేశాడు. క్లీన్ బౌల్డ్ చేశాడు. దీంతో అబ్రార్ తన అహంకారాన్ని ప్రదర్శించాడు. హసరంగ సిగ్నేచర్ సెలబ్రేషన్ (ఫోన్ కాల్)ను అబ్రార్ అనుకరించాడు. హసరంగను రెచ్చగొట్టే విధంగా అతడి వైపునకు కోపంగా చూస్తూ సెలబ్రేషన్ చేసుకున్నాడు.కాగా, 134 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో పాక్ అంత ఈజీగా నెగ్గలేదు. ఓపెనర్లు ఫర్హాన్ (24 పరుగులు), ఫకర్ జమాన్ (17) వేగంగా ఆడడంతో పాక్ త్వరగానే నెగ్గుతుందని అనిపించింది. కానీ, ఆరో ఓవర్లో ఒక బంతి గ్యాప్?లో ఓపెనర్లిద్దరూ పెవిలియన్ చేరారు.

## అమెరికా క్రికెట్‌పై ఐసీసీ వేటు!

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఇటీవల అమెరికా క్రికెట్ సభ్యత్వాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఐసీసీ తమ ప్రకటనలో ఈ సస్పెన్షన్‌కు గల పలు ప్రధాన కారణాలను స్పష్టం చేసింది. అమెరికా క్రికెట్ సంస్థ తమ సభ్యత్వ బాధ్యతలను నియమాలను సరిగా పాటించడంలో పదే పదే విఫలమైంది. ఒక పటిష్టమైన పాలనా వ్యవస్థను రూపొందించుకోవడంలో విఫలం కావడం ఈ నిర్ణయానికి ముఖ్యం కారణం. అమెరికా క్రికెట్ యునైటెడ్ స్టేట్స్ ఒలింపిక్, పారాలింపిక్ కమిటీ (%ఖుూాజ%) నుండి నేషనల్ గవర్నింగ్ బాడీ (%చీ+దీ%) హోదా పొందలేకపోయింది. ఇది ఒక జాతీయ క్రీడా సంస్థకు తప్పనిసరి.అమెరికా క్రికెట్ తీసుకున్న కొన్ని చర్యలు అమెరికాలోనూ, ప్రపంచవ్యాప్తంగానూ క్రికెట్ క్రీడకు చెడ్డపేరు తెచ్చిపెట్టాయి. ఇది కూడా సస్పెన్షన్‌కు ఒక ప్రధాన కారణం.ఈ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఐసీసీ ఒక సంవత్సరం గడువు ఇచ్చినా, అమెరికా క్రికెట్ దాన్ని పాటించలేకపోయింది. అందుక, ఈ క్రీడ దీర్ఘకాల ప్రయోజనాలను కాపాడేందుకు సస్పెన్షన్ తప్పనిసరైందని ఐసీసీ పేర్కొంది.ఈ సస్పెన్షన్ అమెరికా జాతీయ జట్ల ఆటగాళ్లను ప్రభావితం చేయకుండా ఐసీసీ చర్యలు తీసుకుంది. అమెరికా పురుషుల, మహిళల జట్లు యథావిధిగా ఐసీసీ టోర్నమెంట్లలో పాల్గొనడానికి అనుమతించింది. దీనితో పాటు లాస్ ఏంజెల్స్ 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చాలనే ప్రయత్నాలు సజావుగా సాగేలా చూడటానికి కూడా ఐసీసీ హామీ ఇచ్చింది. ప్రస్తుతానికి జాతీయ జట్ల నిర్వహణ, పరిపాలన బాధ్యతలను తాత్కాలికంగా ఐసీసీ లేదా దాని ప్రతినిధులు పర్యవేక్షిస్తారు. దీని వల్ల ఆటగాళ్లకు మద్దతు లభించడంతో పాటు భవిష్యత్తు టోర్నమెంట్లకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సన్నాహాలు చేసుకోవచ్చు.అమెరికా క్రికెట్ తమ సభ్యత్వాన్ని తిరిగి పొందడానికి ఐసీసీ ఓ మార్గాన్ని చూపించింది. దీని కోసం ఒక సాధారణీకరణ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీ అమెరికా క్రికెట్‌తో కలిసి పనిచేసి, పాలనాపరమైన, ఆర్థికపరమైన, నియమ నిబంధనలకు సంబంధించిన సంస్కరణలను అమలు చేయడానికి మార్గనిర్దేశం చేస్తుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609